నల్లగొండ వార్త
నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి
సోమవారం 13, మే 2024 8 పేజీలు



# సర్వం సిద్ధం చేసిన అధికారులు

- పోలింగ్ సామాన్లతో గ్రామాలకు చేరిన సిబ్బంది
- ప్రతి బస్సుకు జీపీఎస్ ట్రాకింగ్
- కేంద్ర, రాష్ట్ర బలగాలతో ప్రత్యేక బందోబస్తు
- భువనగిరి పార్లమెంట్‌కు పోటీప పడుతున్న 39 మంది అభ్యర్థులు
- ఓటు హక్కును వినియోగించుకోనున్న 18,08,585 మంది



8లో...

## పోలింగ్ నిర్వహణకు ఏర్పాట్లు

# పకడ్బందీ




ప్రభాతవార్త, సూర్యాపేట: లోక్‌సభ ఎన్నికల పోలింగ్ నిర్వహణకు అధికారులు పకడ్బందీ ఏర్పాట్లు చేశారు. ఉమ్మడి నల్లగొండ జిల్లా వ్యాప్తంగా ఆయా జిల్లా కలెక్టర్లు, ఎస్పీలు, ఎన్నికల అధికారులు నేడు పోలింగ్ నిర్వహణకు సర్వం సిద్ధం చేశారు. నల్లగొండ, భువనగిరి లోక్‌సభ నియోజకవర్గాల పరిధిలోని అసెంబ్లీ సెగ్మెంట్లలో డిస్ట్రిబ్యూషన్ కేంద్రాలను ఏర్పాటు చేసి ఆదివారము పోలింగ్ సామాగ్రిని సిబ్బందికి అందజేశారు. మెటీరియల్‌తో పోలింగ్ కేంద్రాలకు చేరుకునేలా ఆర్టీసీ బస్సులతో పాటు ఇతర వాహనాలను ఏర్పాటు చేసి ఇబ్బందులు కలగకుండా చర్యలు చేపట్టారు. సాయంత్రానికి ఎన్నికల సిబ్బంది పోలింగ్ సామాగ్రితో ఆయా పోలింగ్ కేంద్రాలకు చేరుకున్నారు. భారీ బందోబస్తు నడుమ ఈవీఎంలు తదితర మెటీరియల్‌ను తరలించారు. సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలపై ప్రత్యేక దృష్టి సారించాలి. అదనపు బలగాలను నియమించి పోలింగ్ సజావుగా జరిగేందుకు చర్యలు తీసుకున్నారు. ఉమ్మడి నల్లగొండ జిల్లా వ్యాప్తంగా 12 శాసనసభ నియోజకవర్గాల పరిధిలో మోడల్ పోలింగ్ కేంద్రాలను పలుచోట్ల ఏర్పాటు చేశారు. కొన్నిచోట్ల చలువ పందిళ్లతో పోలింగ్ కేంద్రాలను ఆకర్షణీయంగా అలంకరించి ఏర్పాటు చేశారు.

2వ పేజీలో...



- కనికరం చూపని అధికార యంత్రాంగం
- కల్లాలలోనే ప్రైవేటు కాంటాలు
- గుడ్లప్పగించి చూస్తున్న అధికార యంత్రాంగం

# కన్నీరు మున్నీరుగా కర్షకులు





2లో...

గుండాల ప్రభాతవార్త: ఆరుగాలం చెమటోడ్చి పండించిన ధాన్యాన్ని కొనుగోలు చేసే నాధుడే కరవుతుండడంతో కర్షకులు కన్నీరు మున్నేరుగా విలపిస్తున్నారు. యాదాద్రి భువనగిరి జిల్లా పరిధిలో సుమారుగా 323 ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసినప్పటికీ ఆశించిన స్థాయిలో కొనుగోలు కేంద్రాలకు వచ్చిన ధాన్యం తూకాలు జరగకపోతున్న తీరు పట్ల సంబంధిత అధికారుల పని తీరుపై రైతులు దుమ్మెత్తి పోస్తున్నారు. అసలే తూకాలు చేయరు, ఒకవేళ తూకం చేసిన రోజుల తరబడి బస్తాలు కొనుగోలు కేంద్రాల్లోనే నిరీక్షణ చేయాల్సిన దుస్థితి నెలకొన్న సంబంధిత అధికారులు ఇటువైపు కన్నెతి చూసే నాధుడే కరవవుతున్నారని పలువరు రైతులు సంబంధిత అధికారులపై మండిపడుతున్నారు.

## ఓట్ల లెక్కింపు కేంద్రంలో ఏర్పాట్లను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ హరిచందన



8లో...

## పోలింగ్ కేంద్రాలకు తరలిన సిబ్బంది



8లో...

డిస్ట్రిబ్యూషన్ సెంటర్‌ను పరిశీలించిన ఎన్నికల అబ్జర్వర్ సూర్యవంశీ

యూత్ మోడల్ పోలింగ్ స్టేషన్ పరిశీలించి ఆర్డీఓను అభినందించిన జిల్లా కలెక్టర్

# పోలింగ్ నిర్వహణకు ఏర్పాట్లు పకడ్బందీ














మొదటి పేజీ తరువాయి

పోలింగ్ కేంద్రాల్లో ఓటర్లకు ఇబ్బందులు కలగకుండా తాగునీరు, టెంట్లు, విద్యుత్తు సౌకర్యాలను కల్పించారు. నేటి ఉదయం ఏడు గంటలకు పోలింగ్ ప్రారంభం కానుంది. సాయంత్రం 6 గంటలకు పోలింగ్ ముగుస్తుంది. ఎన్నికల సిబ్బంది ఆదివారం సాయంత్రం పోలింగ్ కేంద్రాలకు చేరుకుని పోలింగ్ నిర్వహణకు సంబంధించి ఏర్పాట్లును సిద్ధం చేసుకున్నారు. పిఒ,ఏపీవో, ఓపిఓ తదితర సిబ్బంది రాత్రి పొద్దుపోయేంతవరకు ఏర్పాట్లలో నిమగ్నమయ్యారు. మాకు ఓటింగ్ కూడా నిర్వహించనున్నారు. సుదూర ప్రాంతాల్లో ఉంటున్న వారంతా ఓటు హక్కును వినియోగించుకునేందుకు ఆదివారం స్వగ్రామాలకు చేరుకున్నారు. రాష్ట్ర ఎన్నికల సంఘం సోమవారము పోలింగ్ సందర్భంగా వేతనముతో కూడిన సెలవు దినంగా ప్రకటించిన సంగతి తెలిసిందే. సీఈఓ ఈ మేరకు ఆదేశాలు జారీ చేశారు. ప్రైవుటు సంస్థలు కూడా సెలవు దినంగా ప్రకటించాలని ప్రతి ఒక్కరూ ఓటు హక్కు వినియోగించుకునేలా సహకరించాలని ఆదేశించారు. దీంతో ఓటు హక్కు కలిగిన వారంతా తమ స్వగ్రామాలకు చేరుకునేందుకు సరిపడా బసునసలను అందుబాటులో ఉంచారు. పలుచోట్ల రద్దీతో ఇబ్బందులకు గురయ్యారు. పోలింగ్ ప్రశాంతంగా జరిగేందుకు పకడ్బందీ ఏర్పాట్లలో భాగంగా అదనపు పోలీసు బలగాలను ఉమ్మడి నల్లగొండ జిల్లా వ్యాప్తంగా మోహరింపజేశారు. ముఖ్యంగా సమస్య ఆత్మక పోలింగ్ కేంద్రాల వదనద అదనపు బలగాలను ఉంచారు. సూర్యాపేట జిల్లాలో 1201 పోలింగ్ కేంద్రాలు ఉన్నాయి. 1,100 మంది తమిళనాడు రాష్ట్ర హోంగార్డ్స్ అరుణాచల ప్రదేశ్ పోలీసులు జిల్లాకు కేటాయించారు. ఆరు కంపెనీల కేంద్ర సాయుధ బలగాలను అందుబాటులో ఉంచారు. జిల్లా వ్యాప్తంగా 3,500 మంది పోలీసులు ఎన్నికల విధులను నిర్వహిస్తున్నారు. 144 సెక్షన్ విధించారు. ఐదుగురు కంటే ఎక్కువ మంది ఒకచోట ఉండకూడదు. ఓటర్లను ప్రలోభాలకు గురి చేసే చరనయలను అడ్డుకుంటున్నారు. గ్రామాల్లో ఓటర్లకు డబ్బులు, మధ్యం పంపిణీ చేయకుండా నిఘా ఉంచారు. పోలింగ్ కేంద్రానికి 100 మీటర్ల పరిధిలో ఆంక్షలు అమలు చేస్తున్నారు. సూర్యాపేట జిల్లాలో 229 సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను గుర్తించారు. 458 కేంద్రాలలో లోపల బయట సీసీ కెమెరాలు ఏర్పాటు చేశారు. 123 సెక్టార్ ఆఫీసర్లను నియమించారు. 1400 మంది పిఓలు, 1400 మంది ఓపిఓలను, 2,800 మంది ఓపిఓలను నియమించారు. 173 మంది మైక్రో అబ్జర్వర్లు పోలింగ్ కేంద్రాలను నిరంతరము పర్యేవేక్షిస్తారు. సూర్యాపేట జిల్లాలో 10,0012 మంది ఓటర్లు ఉన్నారు. పోలింగ్ కేంద్రాల వద్ద కేంద్ర బలగాలు స్థానిక పోలీసులకు సహాయ సహకారాలు అందిస్తారు. రక్షణ కల్పించడం కేంద్ర బలగాల విధి. ఇది ఇలా ఉండగా ఆదివారం తనిఖీలు మరింత ముమ్మరం చేశారు. అంతర్ జిల్లా, జిల్లా సరిహద్దు చెక్‌పోస్ట్ వద్ద మరింత నిఘా ఉంచి తనిఖీలు చేశారు. ఏది ఏమైనప్పటికీ ప్రశాంత వాతావరణంలో పోలింగ్ నిర్వహించేందుకు అధికారులు అన్ని రకాల చర్యలు తీసుకున్నారు. లోక్‌సభ పోలింగ్ నేపథ్యంలో జిల్లాల పోలీస్ కార్యాలయాల్లో ఎలక్షన్ సెల్, సోషల్ మీడియా మానిటరింగ్ యూనిట్, పోలీస్ కంట్రోల్ రూమ్, సీసీటీవీ కమాండ్ అండ్ కంట్రోల్ రూమ్‌లను అధికారులు ఎప్పటికప్పుడు పరిశీలించనున్నారు. ఆన్లైన్ మానిటరింగ్ చేసే సిబ్బంది ఉత్సాహంగా పనిచేసేలా, సిబ్బంది ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచించారు. సీసీటీవీలను, వెబ్ కెమెరాలను పరిశీలించారు. పోలింగ్ సందర్భంగా అన్ని స్థితిగతులను నమోదు చేయాలని పోలీసు అధికారులు సిబ్బందిని ఆదేశించారు. సూర్యాపేట జిల్లా పోలీస్ కార్యాలయంలో ఎస్పీ రాహుల్ హెగ్డే సీసీటీవీ కమాండ్ అండ్ కంట్రోల్ సెంటర్‌ను పరిశీలించి పలు సూచనలు ఇచ్చారు. ఉమ్మడి నల్లగొండ జిల్లా వ్యాప్తంగా నడే జరిగే పోలింగ్ సందర్భంగా అధికారులు విధుల్లో నిమగ్నమయ్యారు. ఒకవేళ ఈవీఎంలు పనిచేయకపోతే వాటి స్థానంలో కొత్త వాటిని వెంటనే ఏర్పాటు చేసేలా సిబ్బందిని అందుబాటులో ఉంచారు. ఏమాత్రం పొరపాట్లు చోటు చేసుకోకుండా తగిన జాగ్రత్తలు తీసుకుంటున్నారు.

# కన్నీరు మున్నీరుగా కర్షకులు




మొదటి పేజీ తరువాయి

యాదాద్రి జిల్లా పరిధిలోని గుండాల, ఆత్మకూరు, మోత్కూరు, మోటకొండూరు, అడ్డగూడూరు, ఆలేరు తదితర మండలాల పరిధిలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో కుప్పలు తేప్పలుగా వడ్ల రాశులు దర్శనమిస్తూనే ఉన్నాయి. ఇటీవల కురిసిన అకాల వర్షాలతో తూకానికి వచ్చిన ధాన్యం రాశులు తడవడంతోపాటు తూకం వేసిన బస్తాలు ఎగుమతికి నోచుకోక తడిసి ముద్దవ్వడంతో మొలకెత్తి ప్రమాదం దాపురించింది. కనీసం 10 రోజుల దాటిన ధాన్యం ఎగుమతి నోచుకోవడం లేదని పలువురు రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గుండాల మండలంలోని వెల్మజాల, అనంతారము, సుద్దాల, తుర్కలశాపురం గ్రామాల్లో ధాన్యం తూకం వేసి రోజుల తరబడి బస్తాలు ఎగుమతి కోసం నేరీక్షణ చేస్తున్న రవాణా సౌకర్యం లేక కల్లోలోనే సదరు బస్తాలు ఇటీవల కురిసిన అకాల వర్షాలకు తడిసి ముద్దవ్వడంతో అన్నదాతలు నెత్తి నోరు బాదుకుంటున్నారు. ప్రస్తుతం యాసంగి సీజన్‌లో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల వైపు పర్యవేక్షణ చేయాల్సిన అధికారులు మొక్కుబడిగా కొనుగోలు కేంద్రాల వైపు వచ్చి పోతుండడంతో తూకాలు జరగడం లేదు. అయితే తూకం వేసిన బస్తాలు ఎగుమతికి నోచుకోక రైతులు కన్నీరు మున్నీరుగా విలపిస్తున్న వారి పట్ల కనికరం చూపే నాధుడే కరువయ్యారని రైతు కుటుంబాలు తీవ్ర మనోవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇదిలా ఉండగా రోజుల తరబడి ధాన్యాన్ని తూకాలు వేయకపోతుండడంతో విసిగి వేసారిన అన్నదాతలు ప్రైవేటు వ్యాపారులకు అమ్ముకోవాల్సిన దుస్థితి నెలకొన్నది. మండలంలోని వెల్మజాల, అనంతారము, సుద్దాల గ్రామాల్లో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లోనే దర్జాగా ప్రైవేటు వ్యాపారులు కాంటాలు పెట్టి శుభ్రం చేసిన ధాన్యాన్ని తూకాలు చేస్తున్న సంబంధిత అధికారులు గుడ్లప్పగించి చూస్తున్నారే తప్ప రైతుల గోస చూసే నాధులే కరువయ్యారన్న ఆరోపణలు సర్వత్ర వినిపిస్తున్నాయి. ఇది ఇలా ఉండగా తూకం వేసిన బస్తాలను మిల్లులోకి దిగుమతి చేసుకోవడానికి మిల్లర్ల వద్ద సవా లక్ష కొరవి ఎదురవుతున్నందువల్లనే తాము సకాలంలో కొనుగోలు కేంద్రాల నుంచి ధాన్యాన్ని ఎగుమతి చేయలేకపోతున్నామని, లారీలను సరఫరా చేస్తున్న కాంట్రాక్టర్లు ప్రభాతవార్తతో వాపోతున్నారు. ఇప్పటికే రైతులు ఎన్నో ప్రయాసలు ఎదుర్కొని పండించిన ధాన్యాన్ని అడ్డికి పావుశేరు గ్రామీణ ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన ప్రైవేట్ వే బ్రిడ్జి కొనుగోలు కేంద్రాల ద్వారా అమ్ముకున్నారు. ప్రభుత్వం అందించే గిట్టుబాటు ధర కోసం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లో ధాన్యాన్ని పోసి నెలరోజులు గడిచిపోతున్న తూకాలు వేసే నాధుడే కరువయ్యారని, విసిగి వేసారి తమ ధాన్యాన్ని ప్రైవేటు వ్యాపారులకు అమ్ముకోవాల్సిన దుస్థితి దాపురించిందని మండలంలోని పలు గ్రామాల రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గుండాల మండలంలోని తుర్కలశాపురం గ్రామంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రోజుల తరబడి తూకాలు వేసే ధాన్యాన్ని ఎగుమతి చేయకపోవడం ఒక ఎత్తు అయితే శుభ్రం చేసిన ధాన్యాన్ని తూకం వేయడానికి రోజుల తరబడి నిరీక్షణ చేస్తున్నడంతో ఇటీవల కురిసిన అకాల వర్షాలకు పూర్తిగా వరద ప్రవాహానికి కొట్టుకుపోయి బండ కింద పడిపోవాల్సిన దుస్థితి నెలకొన్న అధికారుల్లో మాత్రం కనికరం కలగడం లేదని ఆ గ్రామ రైతులు దుమ్మెత్తి పోస్తున్నారు. విసిగివేసారిన రైతులు తమ ధాన్యాన్ని ప్రైవేటు మార్కెట్‌కు తీసుకెళ్లి అమ్ముకోవాల్సిన దుస్థితి నెలకొన్నదని తుర్కలషాపురం గ్రామంలోని కొంతమంది రైతులు శుక్రవారం తెల్లవారు జామున ట్రాక్టర్లతో జెసిబిల సహాయంతో ధాన్యాన్ని పోసుకొని ఇతర ప్రాంతాలకు తరలించుకోవాల్సిన దుస్థితి నెలకొన్నది. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి ఆరుగాలం చెమటోడ్చి పండించిన ధాన్యాన్ని సకాలంలో తూకాలు చేయాల్సిన కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు కేంద్రాల వైపు కన్నెత్తి చూడకుండా కేవలం సెంటర్ ఇంచార్జిలపై భారం వేసి చేతులు దులుపుకుంటున్నారు. ఫలితంగా తూకం వేసిన ధాన్యం ఎగుమతి చేసుకోకపోవడంతో పాటు ఉన్న ధాన్యాన్ని తూకాలు వేయడానికి నెల రోజులు పడుతున్నాయని విసిగి చెంది ప్రభుత్వ ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లోనే కొనసాగుతున్న ప్రైవేటు వ్యాపారులు నిర్వహిస్తున్న కాంటాల వద్దనే అమ్ముకోవాల్సిన దుస్థితి గతంలో ఏనాడు దాపురించలేదని వ్యవసాయ రైతాంగం అధికారుల పనితీరుపై నిప్పులు చెరుగుతున్నారు.






# పార్లమెంట్ ఎన్నికలకు సర్వం సిద్ధం



**చౌటుప్పల్, మే 12 (ప్రభాతవార్త)** పార్లమెంట్ సార్వత్రిక ఎన్నికల్లో భాగంగా సోమవారం నిర్వహించే ఎన్నికలకు మండలంలో సర్వం సిద్ధం చేశారు. మండల వ్యాప్తంగా మొత్తం 64213 మంది ఓట్లకు గాను మహిళలు 32269, పురుషులు 31943, ఒక్క ఓటు ఇతరులు ఉండగా మొత్తం 64213 మంది ఓటు హక్కును కలిగి ఉన్నారు. వీరి కోసం మండలంలో మొత్తం 75 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశారు. కాగా చౌటుప్పల్ కేంద్రం నుంచి ఆయా పోలింగ్ కేంద్రాలకు కేటాయించిన సిబ్బంది, ఈవిఎం మిషన్లు, ఎలక్షన్ సామాగ్రితో పాటు పోలింగ్ సిబ్బంది ప్రత్యేక బస్సుల్లో తరలి వెళ్లారు. ఎండలు కొడుతున్న దృష్ట్యా పోలింగ్ కేంద్రాల వద్ద ప్రత్యేక శామియానాలను, తాగునీటి వసతి తదితరాలను ఏర్పాటు చేశారు.

**సంస్థాన్‌నారాయణపురంలో..**

సంస్థాన్‌నారాయణపురం మండలంలో పార్లమెంట్ ఎన్నికల నిర్వాహణ కోసం 54 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశారు. మండలంలో మొత్తం 39540 మంది ఓటర్లు ఉండగా, అందులో 19868 మంది పురుషులు, 19672 మంది మహిళలు ఓటు హక్కు కలిగి ఉన్నారు. ఎన్నికల నిర్వాహణ కోసం కేటాయించిన పోలింగ్ కేంద్రాలకు సిబ్బంది సామాగ్రిని తీసుకుని సాయంత్రానికి చేరుకున్నారు.

# వైభవంగా శ్రీ కాశీ విశ్వేశ్వర స్వామి కల్యాణ మహోత్సవం



**బీబీనగర్, మే 12 (ప్రభాతవార్త)** బీబీనగర్ మండలం జైనపల్లి గ్రామంలోని శ్రీ హనుమాన్ కాశీ విశ్వేశ్వర స్వామి ఆలయ వార్షిక బ్రహ్మోత్సవాలు వైభవంగా నిర్వహించారు. ఉత్సవాల్లో భాగంగా ఆదివారం రాత్రి ఆలయ ప్రాంగణంలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన మండపంలో శ్రీ కాశీ విశ్వేశ్వర స్వామి కల్యాణ మహోత్సవ వేడుకలను వేద పండితులు నేరాళ్లపల్లి ఆంజనేయశర్మ, నేరాళ్లపల్లి కృష్ణమూర్తి శర్మ, విజయ్‌కుమార్‌ల మంత్రోత్సవాల మధ్య అత్యంత వైభవోపేతంగా నిర్వహించారు. ఉత్సవాలకు గ్రామ ప్రజలే కాకుండా పరిసర ప్రాంత గ్రామాలకు చెందిన ప్రజలు స్వామి వారి కల్యాణ వేడుకలను తిలకించేందుకు భారీగా తరలి వచ్చారు. దాతలు మొరిగాడి శ్రీనివాస్, నక్కిర్తి రమేష్ ముదిరాజ్, మైలారం మహేష్, దూడల మధుగౌడ్, తంతరపల్లి బాలక్రిష్ణగౌడ్, తంతరపల్లి నరేష్‌గౌడ్, గోపనపల్లి రాజశేఖర్, పొట్ట మహేష్‌ల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంల్లో ఆలయ పర్యవేక్షకులు మందుగుల చంద్రశేఖర్‌గుప్తా, మాజీ సర్పంచులు తంతరపల్లి అంజయ్య, బెజ్జంకి నరేందర్‌రెడ్డి, మొరిగాడి బాలమల్లేశం, నాయకులు తమగొండ బాలపోచయ్య, మధు, గణ్రేష్, సోం శ్రీనివాస్, రమేష్, కోమటిరెడ్డి భూపాల్‌రెడ్డి, మహిపాల్‌రెడ్డి, చంద్రమౌళి, శ్రీనివాస్‌రెడ్డి, బాలక్రిష్ణ, రామిడి సుమంత్‌రెడ్డి, అమరేందర్‌రెడ్డి, అమరలింగం, ఆరుముళ్ల రాజు తదితరులున్నారు.

## కోటి కుబేర కుంకుమార్చనకు తరలి వెళ్లిన గాంధీ గ్లోబల్ ట్రస్టు మహిళలు

**చౌటుప్పల్, మే 12 (ప్రభాతవార్త)**



హైద్రాబాద్‌లోని మన్నెగూడ సమీపంలో గల ఓ కన్వెన్షన్ హాల్‌లో శివ రాజయోగి కృష్ణ స్వామిజీ బ్రహ్మత్వంలో రాజ్య షామలా జన్మదినోత్సవం, అక్షర తృతీయ సందర్భంగా శుక్రవారం నిర్వహించిన కుంకుమార్చనకు చౌటుప్పల్ గాంధీ గ్లోబల్ ట్రస్టు ఫ్యామిలీకి చెందిన వంద మంది మహిళలు తరలి వెళ్లారు. ఈ సందర్భంగా ఏక కాలంలో 15 వేల మంది మహిళలతో కుంకుమార్చన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ట్రస్టు ప్రతినిధులు వెన్‌రెడ్డి సంధ్య, ఉజ్జిని మంజుల, బొబ్బిళ్ల సంధ్య, పోలోజు శ్రీలత, బొబ్బిళ్ల మహదేవి, సుజాత, సింగిరెడ్డి రజిత, మామిడి వెంకటమ్మ, బద్దం స్వప్న, పోలోజు జ్యోతి, చింతల రజిత, కీర్తన, నాంపల్లి సంగీత, సింగిరికొండ శైలజ, దాచెపల్లి రమాదేవి, సముద్రాల వాణి, కాంశెట్టి శ్రీదేవి, నాంపల్లి అమృత, కటకం సునిత, తేలుకుంట్ల భార్గవి, సముద్రాల సౌజన్య, పల్లవి, సంధ్యా, నిఖిత, అశ్విని, అందాలు, జ్యోతి, వసంత తదితరులు తరలి వెళ్లారు.

## రొడ్డ అంజయ్య ఆశయ సాధన కోసం పాటుపడాలి : చేరుపల్లి

**చౌటుప్పల్, మే 12 ప్రభాతవార్త** రొడ్డ అంజయ్య ఉద్యమ స్ఫూర్తితో ప్రజా సంఘాల నాయకులు పనిచేయాలని సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు చేరుపల్లి సీతారాములు అన్నారు. ఆదివారం స్థానిక కందాల రంగారెడ్డి స్మారక భవన్‌లో రొడ్డ అంజయ్య ద్వితీయ వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళ్ళు అర్పించారు. ఆయన ప్రజా సంఘాలను ఏకం చేస్తూ సిపిఎం పార్టీ అభ్యున్నతికి, ప్రజల సమస్యలపై చేపట్టిన ఉద్యమాలను ప్రస్తుతించారు. ఆయన ఆశయ సాధన కోసం పాటుపడాలన్నారు. ప్రజా సంఘాల నాయకులు ఎండి.పాషా, ఎర్ర ఊషయ్యల ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు బోయ యాదయ్య, గోశిక కరుణాకర్, బందారు నర్సింహా, బత్తుల దాసు, బి.స్వామి, రాజు, విక్రమ్, ప్రకాష్, ఎండి.ఖయ్యూం, ఎండి.ఖాసీం, నందిపాటి మనోహర్, రామచంద్రారెడ్డి, దాసరి ప్రకాష్ తదితరులున్నారు.



## పార్లమెంట్ ఎన్నికలకు అన్ని ఏర్పాట్లు పూర్తి

**బీబీనగర్, మే 12 (ప్రభాతవార్త)**



బీబీనగర్ మండలంలో నేడు జరిగే పార్లమెంట్ ఎన్నికలకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ఎంపిడిఓ శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. మండల వ్యాప్తంగా మొత్తం 42134 మంది ఓటర్లు తమ ఓటు హక్కు కలిగి ఉన్నారు. ఇందులో 20908 మంది పురుషులు కాగా, 21226 మంది మహిళలు ఓటు హక్కు కలిగి ఉన్నారు. ఎన్నికల నిర్వాహణ కోసం ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా ప్రత్యేక పోలీసు బందోబస్తును ఏర్పాటు చేశారు. వేసవి కాలం ఎండ తీవ్రతను దృష్టిలో పెట్టుకుని ఓటర్లకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా ముందస్తుగా అన్ని చర్యలు తీసుకుంటున్నట్లు ఆయన తెలిపారు.

# నేరాలు-దారుణాలు

## గుర్తు తెలియని మృతదేహం లభ్యం

-పలు అనుమానాలకు తావిస్తున్న ఘటన

-ఎలిక్కి పడిన స్థానికులు

**భువనగిరి రూరల్,(ప్రభాతవార్త):**



భువనగిరి మండలం యెర్రంబెల్లి గ్రామ రెవెన్యూ పరిధిలోని నారా గుట్టపై డెడ్ బాడీ లభ్యమయింది. మృతదేహం గుర్తుపట్టలేనంత కుళ్లిపోయిన స్థితిలో ఉంది. హత్య చేసి ఇక్కడ పడేశారా..? ఆత్మహత్య చేసుకున్నాడా అనే సందేహాలతో గ్రామంలోని ప్రజలు ఉలిక్కి పడుతున్నారు. గ్రామస్తులు పోలీసులకు సమాచారం అందించగా హుటాహుటిన ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు కుళ్లిపోయి దుర్వాసన వస్తుండడంతో రెండు, మూడు రోజుల క్రితం చనిపోయినట్లు గుర్తించారు. సుమారు 35 నుండి 40 సంవత్సరాల వయస్సు ఉన్నట్లు, గోధుమ కలర్ పాయింట్, కట్ బనియన్‌తో ఉన్నట్లు పోలీసులు గుర్తించారు. అనంతరం అక్కడే శవ పంచనామా నిర్వహించి మృత దేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం భువనగిరి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. కేసు నమోదు చేసుకుని పరిశోధన చేస్తున్నామని భువనగిరి రూరల్ పోలీసులు తెలిపారు.

## రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

**మిర్యాలగూడ, మే 12 (ప్రభాతవార్త)**



రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి చెందిన సంఘటన మిర్యాలగూడ మండలం గూడూరు పరిధిలో ఆదివారం తెల్లవారుజామునజరిగింది. మిర్యాల గూడ రూరల్ ఎస్ఐ నరేష్‌కుమార్ తెలిపిన వివరాల ప్రకారం. .దామరచర్ల మండలం నర్సాపురం గ్రామానికిచెందిన మాలోతు వాగ్య(40) కిరాణా దుకాణం నిర్వహిస్తున్నాడు. కాగా సరుకులు కొనేందుకు తన ద్విచక్రవాహనంపై మిర్యాలగూడకు వస్తుండగా గూడూరు వద్ద నార్కట్‌పల్లి-అద్దంకి హైవే రహదారిపై గుర్తు తెలియని వాహనం వెనుక నుండి వాగ్య ద్విచక్రవాహాన్నిఢీకొట్టింది. ఈ ప్రమాదంలో వాగ్య అక్కడికక్కడే మృతి చెందాడు. మృతుని భార్య లలిత, ఇద్దరు సంతానం ఉన్నారు.లలిత ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ పేర్కొన్నారు.

## ఘనంగా మాతృదినోత్సవ వేడుకలు

**సంస్థాన్‌నారాయణపురం, మే 12 (ప్రభాతవార్త)**



మాతృదినోత్సవ వేడుకలను ఆదివారం నారాయణపురంలో ఘనంగా నిర్వహించారు. వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ వైస్ ప్రెసిడెంట్ ఇకుకుళ్ల రామకృష్ణ-మమతా దంపతుల సిల్వర్ జుబ్లీ సందర్భంగా వాసవి క్లబ్ సీనియర్ సిటిజన్ కపుల్స్ నల్లగొండ ఆధ్వర్యంలో జనగాం గ్రామంలో వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా గజవెల్లి సావిత్రమ్మకు పాదపూజ చేశారు. సేవా కార్యక్రమాల కింద గొడుగులను, మహిళలకు చీరెలు, మజ్జిగ, బిస్కెట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమాల్లో కెసిజిఎఫ్ అధ్యక్షులు గజవెల్లి సత్తయ్య, కార్యదర్శి బిక్కుమల్ల రవీందర్, కోశాధికారి గజవెల్లి యాదయ్య, కుటుంబ సభ్యులు జానాబాయి, యాదయ్య, సత్తయ్య, ప్రసన్న, కృష్ణయ్య, అందాలు, రత్నమాల, సాంబమూర్తి, వరలక్ష్మీ, వెంకటరమణ, ఇందిరా, వేణు, లావణ్య, నాగేష్, స్వాతి తదితరులు పాల్గొన్నారు.

# పోలింగ్ కేంద్రాలలో సౌకర్యాల ఏర్పాట్లు పూర్తి



నల్లగొండ, ప్రభాతవార్త, ప్రతినిధి: ఓటర్లందరూ నిర్భయంగా, స్వేచ్ఛగా పోలింగ్ కేంద్రాలకు వచ్చి ఓటు వేయాలి అని జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి, నల్లగొండ పార్లమెంటరీ నియోజకవర్గం రిటర్నింగ్ అధికారి దాసరి హరిచందన పిలుపునిచ్చారు. నల్లగొండ పార్లమెంట్ నియోజకవర్గానికి సంబంధించి జిల్లా వ్యాప్తంగా 2061 పోలింగ్ కేంద్రాలలో ఏర్పాటులన్నింటిని పూర్తి చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి దాసరి హరిచందన తెలిపారు. ఆదివారం సాయంత్రం నాటికి పోలింగ్ బృందాలన్నీ సంబంధిత పోలింగ్ కేంద్రాలకు చేరుకుంటాయని ఆమె వెల్లడించారు. ఆదివారం నల్లగొండ పట్టణంలోని ఎన్జీ కళాశాలలో ఏర్పాటుచేసిన పార్లమెంట్ ఎన్నికల పంపిణీ కేంద్రాన్ని ఆమె సందర్శించారు. అక్కడ పోలింగ్ సిబ్బంది మెటీరియల్ పంపిణీ, పోలింగ్ కేంద్రాలకు తరలించే ఏర్పాటును సిబ్బందికి భోజన, ఇతర సౌకర్యాలను తనిఖీ చేశారు. అనంతరం మీడియాతో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఈ సంవత్సరం జిల్లాలో ఓటింగ్ శాతం పెంచేందుకు స్వీప్ కార్యక్రమాల ద్వారా ఓటర్లలో పెద్ద ఎత్తున అవగాహన చేపట్టడం జరిగిందని చెప్పారు. వేసవిని దృష్టిలో ఉంచుకొని పోలింగ్ కేంద్రాలలో నీడ, తాగునీరు, టాయిలెట్స్ తోపాటు, మెడికల్ బృందాలను ఏర్పాటు చేయడం జరిగిందని, సెక్టోరల్ అధికారులతో పాటు, అంబులెన్స్‌లు సైతం ఏర్పాటు చేశామని





చెప్పారు. పోలింగ్ కేంద్రాలలో ఎలాంటి ఆ సౌకరానయలు లేకుండా అన్ని సౌకర్యాలు కల్పించామని, జిల్లాలోని ఓటర్లందరూ స్వేచ్ఛగా, నిర్భయంగా పోలింగ్ కేంద్రాలకు వచ్చి వారి ఓటు హక్కును వినియోగించుకోవాలని పిలుపునిచ్చారు. ఈ నెల 11వ తేదీ సాయంత్రం నుండి ఎన్నికల ప్రచారం ముగిసినందున ఎన్నికల ప్రవర్తనా నియమావళిని కట్టుదిట్టంగా అమలు చేసేందుకు 85 ఎఫ్ఎస్‌టి, ఎస్ఎస్‌టి, వీఎస్‌టి, వివిటి బృందాలు పర్యవేక్షణ చేస్తున్నాయని, ఎక్కడ ఎలాంటి సంఘటన జరగకఉండా చరనయలు తీసుకుంటున్నామని తెలిపారు. సి-విజిల్ ద్వారా ఇప్పటివరకు 180 ఫిర్యాదులు రాగా, వాటన్నిటిని కేవలం 55 నిమిషాల లోపే బృందాలు ఆ ప్రదేశాలకు వెళ్లి పరిష్కరించడం జరిగిందని తెలిపారు. పోలింగ్‌కు సర్వం సిద్ధంగా ఉన్నట్లు ఆమె తెలిపారు. నల్లగొండ ఆర్డీవో రవి కుమార్, డీఆర్డిఒ నాగిరెడ్డి తదితరులు ఉన్నారు.

# ఎన్నికలకు సర్వం సిద్ధం

## సహాయ ఎన్నికల అధికారి సుబ్రమణ్యం




చండూరు,12మే,ప్రభాతవార్త: నేడు జరుగనున్న పార్లమెంట్ ఎన్నికలకు గాను సర్వం సిద్ధం చేసినట్లు సహాయ ఎన్నికల అధికారి సుబ్రమణ్యం తెలిపారు. నియోజకవర్గంలో మొత్తం 317 పోలింగ్ కేంద్రాలకు గాను 32 రూట్లలో పోలీస్ బందోబస్తు నడుమ ఈవిఎంలను పోలింగ్ బూత్‌లకు తరలించారు. 30మంది అభ్యర్థులు బరిలో ఉన్నారు.నియోజకవర్గంలో మొత్తం 257557 మంది ఓటర్లు ఉండగా, ఇందులో మహిళలు 129321, పురుషులు 128233 , ఇతరులు 3 ఉన్నారు. ఇందుకుగాను ఎన్నికల అధికారులు 396 కంట్రోల్ యూనిట్లు,443 వివిప్యాట్లతో ఈవిఎంలను పోలింగ్ బూత్‌లకు తరలించారు. నియోజకవర్గంలో మొత్తం 317 పోలింగ్ బూతులు 217 ప్రదేశాలలోఉండగా, చండూరు మండలంలో 41 బూతులలో మొత్తం 35099 మంది ఓటర్లు ఉండగా, ఇందులో పురుషులు 17498, మహిళలు 17600,ఇతరులు1, మునుగోడులో 44 బూతులకు 37343 ఓటర్లకు గాను పురుషులు 18651,మహిళలు 18692, మర్రిగూడలో 33 బూతులలో నాంపల్లి మండలంలో 46 బూతులలో 35566గాను పురుషులు 17505 ,మహిళలు 18060, ఇతరులు 1, గట్టుప్పలలో 17 బూతులలో 15507 ఓటర్లకుగానే పురుషులు 7801, మహిళలు 70706 ,చౌటుప్పల్‌లో 720 బూతులలో మొత్తం 64213ఓటర్లకు గాను మహిళలు 32269,పురుషులు 31963, ఇతరులు 1,సంస్థాన్ నారాయణపురం మండలంలో 54 బూతులలో మొత్తం 39500 ఓటర్లలో 19868 పురుషులు,మహిళలు19672 ఉన్నారు.ఒక్కో పోలింగ్ బూత్‌కు ఒక ప్రిసైడింగ్ అధికారి ,ఒక సహాయ ప్రిసైడింగ్ అధికారి, ఇద్దరు పివోల చొప్పున మొత్తం 317 పోలింగ్ కేంద్రలకు 396 మంది పివోలు, 396మంది ఏపివోలు ,792 మంది ఓపివోలు, ఎన్నికల సిబ్బంది విధులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.ఈ ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించేందుకుగాను ఇద్దరు డీఎస్పీలు, నలుగురు సిఐలు, 20మంది ఎస్ఐలు,సుమారు 600మంది పోలీస్ సిబ్బంది, 200మంది పారామిలటరీ బలగాలతో కట్టుదిట్టమైన భద్రత ఏర్పాట్లు చేసినట్లు సహాయ ఎన్నికల అధికారి పేర్కొన్నారు. నియోజకవర్గ వ్యాప్తంగా 65 పోలింగ్ కేంద్రాలను (32ప్రదేశాలు) సమస్యాత్మక కేంద్రాలుగా గుర్తించి అక్కడ ఎటువంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా ఓటర్లు ప్రశాంతంగా ఓటు హక్కును వినియోగించుకు నేందుకుగాను పారామిలటరీ బలగాలను ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు.



# ఎన్నికల విధులు నిర్వహించే సిబ్బంది సమన్వయంతో పని చేయాలి

## జిల్లా ఎస్పీ చందనా దీప్తి



నల్లగొండ, ప్రభాతవార్త, ప్రతినిధి: ఎన్నికల సజావుగా ప్రశాంత వాతావరణంలో జరుగుటకు ఎన్నికల విధుల్లో ఉన్న పోలీస్ సిబ్బంది కృషి చేయాలి. నేడు లోక్‌సభ ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో ఎన్నికలు సజావుగా, ప్రశాంతమైన వాతావరణంలో జరుగుటకు ప్రజలు తమ ఓటు హక్కు వినియోగించుకునేలా పోలింగ్ కేంద్రాల వద్ద పటిష్ట భద్రతా చర్యలు తీసుకోవడమైనది అని జిల్లా ఎస్పీ చందనా దీప్తి అన్నారు.నల్లగొండ పట్టణ కేంద్రంలోని యన్.జి కళాశాల ఈవీఎం డిస్ట్రిబ్యూషన్ సెంటర్ నందు ఎన్నికల విధులు నిర్వహిసున్సన్న పోలీస్ సిబ్బందికి పార మిలటరీ బలగాలకు అవగాహన కార్యక్రమం (బ్రీఫింగ్ సెషన్)ను నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ...జిల్లాలో ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో శాంతియుతంగా నిర్వహించుటకు ప్రతి ఒక్క పోలీస్ అధికారి మరియు సిబ్బంది కృషి చేయాలని అన్నారు. విధి నిర్వహణలో ఉన్న ఎన్నికల సిబ్బందికి సమన్వయంతో జిల్లా పోలీస్ సిబ్బంది పనిచేయాలని అన్నారు. ప్రతి పోలింగ్ కేంద్రాలలో ఓటర్లకు అన్ని సౌకర్యాలు ఉండేలా సంబంధిత అధికారులతో మాట్లాడి సరిచూసుకోవాలని, ఓటర్లు క్యూలైన్లు పాటించే విధంగా, పోలింగ్ కేంద్రాల్లోకి ఎలాంటి మండే పదార్థాలు ఇతర రసాయనాలు తీసుకెళ్లకుండా జాగ్రత్తగా తనిఖీ చేయాలని, 100 మీటర్ల పరిధిలోకి ఎవ్వరూ రాకుండా చూడాలని, ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా జాగ్రత్తలు వహించాలని అన్నారు. చెక్‌పోస్ట్‌ల వద్ద విధులు నిర్వహించే వారు ప్రధానంగా సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలు గల గ్రామాల్లో ప్రత్యేక దృష్టి సారించాలని, పలు జాగ్రత్తలు సూచించారు. ఓటర్లను ప్రలోభపెట్టే డబ్బు, మద్యం పైన నిఘా పెట్టాలని శాంతి భద్రతలకు విఘాతం కలిగించే వారిని, ఎవరైనా ఎన్నికల ఉల్లంఘనకు పాల్పడినట్లయితే తక్షణమే సంబంధిత పై అధికారులకు తెలిపాలని అన్నారు. ఓటర్లకు భరోసా కలిగించే విధంగా ఎన్నికల విధులు పారదర్శకంగా నిర్వహించాలని పోలీస్ అధికారులకు మరియు సిబ్బందికి తెలిపారు. రేపు ఉదయం నుండి సాయంత్రం వరకు జరిగే ఎన్నికల బందోబస్తులో ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా నియంత్రించడమే లక్ష్యంగా పని చేయాలని కోరారు. ఈ రోజు డిస్ట్రిబ్యూషన్ సెంటరన నుండి పోలింగ్ కేంద్రాలకు ఈవీఎంలను స్ట్రాంగ్ రూమ్‌కు తరలించే వరకు జాగ్రత్తగా ఉండాలి అని అన్నారు. ఎట్టి పరిస్థితుల్లోనూ పోలింగ్ కేంద్రాల వదిలి వెళ్లరాదని అన్నారు. క్రిటికల్ పోలింగ్ స్టేషన్‌లలో ఎలాంటి సమస్యలు రాకుండా చూడాలని, పోలింగ్ రోజున ఏమైనా సంఘటనలు జరిగితే వెంటనే పోలింగ్ అధికారికి తెలియజేయాలని తెలిపారు. పోలింగ్ ప్రశాంతంగా జరిగేలా అందరూ కృషి చేయాలని వారు తెలిపారు.

### శాంతి భద్రతల విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు తప్పవు జిల్లా ఎస్పీ

జిల్లాలో ప్రశాంత వాతావరణంలో ప్రజలు ఓటు హక్కు వినియోగించుకోవాలని అన్నారు. శాంతి భద్రతలకి విఘాతం కలిగించే వారి పట్ల కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. జిల్లా వ్యాప్తంగా 144 సెక్షన్ అమలులో ఉన్నందున గుంపులు గుంపులుగా 5గురు కంటే ఎక్కువ తిరగరాదని అన్నారు. ఓటర్లను ప్రలోబ పెట్టే డబ్బు, మద్యం ఇతర సంబంధిత వస్తువులు ఎవరైనా పంచితే వెంటనే సి.విజిల్ ఎవిటి యాప్‌లో అప్‌లోడ్ చేయుట కానీ డయల్ 100కి సమాచారం ఇవ్వాలని తెలిపారు.



# అధికారుల సాక్షిగా బాల కార్మికులు

## ఎన్నికల సామాగ్రి పంపిణీ కేంద్రం వద్ద పనులు

### బాలల హక్కులను కాపాడేదెవరు ..?



హుజూర్‌నగర్‌టౌన్ మే 12 ప్రభాతవార్త : హుజూర్‌నగర్ నియోజకవర్గ కేంద్రంలోని వ్యవసాయ గోదాంలో ఎన్నికల సామాగ్రి పంపిణీ కేంద్రం వద్ద మైనర్లతో పని చేయించిన సంఘటన ఆదివారం చోటుచేసుకుంది. ఎంపి ఎన్నికల కోసం పోలింగ్ కేంద్రాలకు ఎన్నికల సామాగ్రి, సిబ్బందిని తరలించేందుకు స్థానిక వ్యవసాయ మార్కెట్ గోదాం వద్ద ఎని ్నకల సహాయ అధికారి, ఇతర అధికారులు ఏర్పాటు చేసిన పంపిణీ కేంద్రం వద్ద ఏర్పాటు చేసిన భోజన కార్య క్రమాలు, మంచినీటి సౌకర్యం పనుల్లో బాలురచేతపనులు చేయించడం పట్ల ఎన్నికల విధుల కోసం వచ్చిన అధికారులు ఆశ్చర్యం వ్యక్తం చేశారు. మైనర్ బాలుర హక్కులను పర్యవేక్షించే అధికారులే వారితోపని చేయించడం ఏమిటని వారు ఆగ్రహం వ్యక్తం చేశారు. పాఠశాలల్లో, ఇతర ప్రాంతాలలో చిన్న పిల్లలతో పనులు చేయించడం చట్ట ప్రకారం నేరమని చెప్పే అధికారులు అలాంటి పనులు చేయించే వారిపై కేసులు పెట్టి వారిని శిక్షించే అధికారులే తమ బాధ్యతలను మరిచి బాలల హక్కులను కాలరాయడం ఏమిటని ప్రశ్నిస్తున్నారు. రెవిన్యూ, పోలీస్, ఇతర ప్రభుత్వ అధికారులలాంటి పెద్దల సాక్షిగా మానవ హక్కుల ఉల్లంఘన జరిగితే వారి హక్కులను ఇక కాపాడేది ఎవరని పలువురు ప్రశ్నించుకోవడం కనిపించింది. అధికారులు ఇలాంటి కార్యక్రమాలలో బాలలను శ్రామికులుగా పనిచేయించడం తగదని మరోసారి ఇలాంటి చర ్యలు జరగకుండా చూ డాలని పలువురు కోరుతున్నారు.

# పోలింగ్ నిర్వహణకు ఏర్పాట్లు

**నడిగూడెం,మే12, (ప్రభాతవార్త) :**

మండలంలో లోక్‌సభ ఎన్నికల పోలింగ్ నిర్వహణకు గాను అధికారులు ఏర్పాట్లు సిద్ధం చేశారు. మండలంలో 29 పోలింగ్ కేంద్రాలు ఉన్నాయి. 24289 మంది ఓటర్లు నమోదు అయ్యారు. నేడు ఓటు హక్కును వినియోగించుకోనున్నారు. పోలింగ్ కేంద్రాల్లో ఓటర్లకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా తగిన సౌకర్యాలు కల్పించారు. విద్యుత్, మంచినీరు సౌకర్యాలను అందుబాటులో ఉంచారు. ఎండ వేడిమి కారణంగా ఓటర్లు ఇబ్బంద్ లు పడకుండా వైద్యసిబ్బందిని కూడా అందుబాటులో ఉంచారు. 29 పోలింగ్ కేంద్రాలకు ఆదివారం సాయంత్రం పోలింగ్ సిబ్బంది చేరుకున్నారు. నేడు పోలింగ్ నిర్వహణకు గాను ఏర్పాట్లలో నిమగ్నమయ్యారు. అధికారులు ఎప్పటికప్పుడు పోలింగ్ కేంద్రాలను పర్యవేక్షిస్తున్నారు. అదనపు పోలింగ్ బలగాలను కూడా మండలానికి రప్పించారు. నేడు ఉదయం 7 గంటలకు పోలింగ్‌ను ప్రారంభించేందుకు ఏర్పాట్లు సిద్ధం చేశారు. ప్రశాంత వాతావరణంలో పోలింగ్ నిర్వహించేందుకు అధికారులు ఏర్పాట్లు సిద్ధం చేశారు. సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలపై ప్రత్యేక దృష్టి సారించారు.




నడిగూడెంలో గ్రామపంచాయతీ కార్యాలయంలో మోడల్ పోలింగ్ కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. ఆకర్షణీయంగా కేంద్రాన్ని అలంకరించారు. మండలంలో పలు గ్రామాలలో మోడల్ పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశారు.

# అంగన్‌వాడీ కేంద్రాలకు సెలవులు ప్రకటించాలి

**నడిగూడెం,మే12, (ప్రభాతవార్త) :**

తీవ్ర ఎండల కారణంగా అంగన్‌వాడీ కేంద్రాలకు సెలవులు ప్రకటించాలని చిన్నారుల తల్లిదండ్రులు కోరుతున్నారు. 5 సంవత్సరాలలోపు చిన్నారులు కేంద్రాలలో చదువుకుంటున్నారు. ఉష్ణోగ్రతలు తీవ్రంగా ఉన్నప్పటికీ వేసవి సెలవులు ప్రకటించకపోవడంతో చిన్నారులు కేంద్రాలకు వచ్చేందుకు ఆసక్తి చూప డం లేదు. పౌష్టికాహారాన్ని ఇంటింటికి వెళ్ళి సరఫరా చేయాలని పలువురు కోరుతున్నారు. ఆయాలకు సెలవులు ప్రకటించారు. టీచర్లకు, చిన్నారులకు సెలవులు మాత్రం ప్రకటించలేదు. సంబంధిత శాఖ అధికారులకు సెలవులు ఇవ్వాలని వినతిపత్రం అందజేసినప్పటికీ నేటికి అమలుకు నోచుకోలేదు. రోహిణికార్తె మరో 10 రోజుల్లో ప్రవేశించనున్నందున ఉష్ణోగ్రతలు మరింత పెరిగే అవకాశం ఉండడంతో అంగన్‌వాడీ కేంద్రాలకు సెలవులు ప్రకటించాలని చిన్నారుల తల్లిదండ్రులు కోరుతున్నారు.

# మాతృమూర్తికి నీరాజనం

**అనంతగిరి (ప్రభాతవార్త):**



మండల పరిధిలోని లక్కవరం గ్రామంలో మాజీ సర్పంచ్ కూరపాటి భూపతి ఆధ్వర్యంలో తన కుటుంబ సభ్యులతో కలిసి అంతర్జాతీయ మాతృ దినోత్స వం(మదర్స్ డే) వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కూరపాటి భూపతి మాట్లాడుతూ.. ప్రతీ అమ్మకు నిజానికి ఆరోజు ఈరోజు కాకుండా ప్రతి రోజు అమ్మ రోజేనని పేర్కొన్నారు. ఈ అవనిలో దేవుడు ఎన్నో అద్భుతాలు సృష్టించాడు. అపురూపమైన ప్రేమ ఏదైనా ఉంది అంటే అది ఒక అమ్మ ప్రేమ మాత్రమేనని, మాతృమూర్తులందరికీ మాతృ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయ కులు బుర్ర నరసింహారెడ్డి, వెంకట్ రెడ్డి, మాజీ ఉపసర్పంచ్ కబీర్, కాంగ్రెస్ మండల యూత్ అధ్యక్షులు మీరా, సూరి, అచ్చయ్య, ఏసోబు అలీఫ్, రామయ్య, పరుశురాం, జయమ్మ, మంగమ్మ తదితరులు పాల్గొన్నారు.

# పోలింగ్ బూతులకు చేరిన ఎన్నికల సామాగ్రి

**మునగాల (ప్రభాతవార్త):**



పార్లమెంట్ ఎలక్షన్ నిర్వహణకు పోలింగ్ బూతులు వద్దకు ఎన్నిక సామాగ్రి ఆదివారం చేరుకుంది. ఈ సందర్భంగా సెక్టోరియల్ అధికారి అనిల్ కుమార్ మాట్లాడుతూ.. మండలంలోని పోలింగ్ బూత్‌లో వద్ద ఎన్నికల నిర్వహనకు సర్వం సిద్ధం చేసినట్లు తెలిపారు. ఓటర్లు అసౌకర్యానికి గురి కాకుండా అన్ని రకాల ఏర్పాట్లు చేసి అందుబాటులో ఉంచినట్లు చెప్పారు.

# ఎన్నికలకు సర్వం సిద్ధం





**...సహాయ ఎన్నికల అధికారి సుబ్రమణ్యం**

**చండూరు,12మే,(ప్రభాతవార్త):**

నేడు జరుగనున్న పార్లమెంట్ ఎన్నికలకు గాను సర్వం సిద్ధం చేసినట్లు సహాయ ఎన్నికల అధికారి సుబ్రమణ్యం తెలిపారు.నియోజకవర్గంలో మొత్తం 317 పోలింగ్ కేంద్రాలకు గాను 32 రూట్లలో పోలీస్ బందోబస్తు నడుమ ఈవిఎంలను పోలింగ్ బూత్‌లకు తరలించారు.30మంది అభ్యర్థులు బరిలో ఉన్నారు.నియోజకవర్గంలో మొత్తం 257557 మంది ఓటర్లు ఉండగా, ఇందులో మహిళలు 129321,పురుషులు 128233 , ఇతరులు 3 ఉన్నారు. ఇందుకుగాను ఎన్నికల అధికారులు 396 కంట్రోల్ యూనిట్లు,443 వివిప్యాడ్లతో ఈవిఎంలను పోలింగ్ బూత్‌లకు తరలించారు. నియోజకవర్గంలో మొత్తం 317 పోలింగ్ బూతులు 217 ప్రదేశాలలోఉండగా, చండూరు మండలంలో 41 బూతులలో మొత్తం 35099 మంది ఓటర్లు ఉండగా, ఇందులో పురుషులు 17498, మహిళలు 17600,ఇతరులు1, మునుగోడులో 44 బూతులకు 37343 ఓటర్లకు గాను పురుషులు 18651,మహిళలు 18692 ,మర్రిగూడలో 33 బూతులలో నాంపల్లి మండలంలో 46 బూతులలో 35566గాను పురుషులు 17505 ,మహిళలు 18060,ఇతరులు 1,గట్టుప్పలలో 17 బూతులలో 15507 ఓటర్లకుగానే పురుషులు 7801,మహిళలు 70706 ,చౌటుప్పల్‌లో 720 బూతులలో మొత్తం 64213ఓటర్లకు గాను మహిళలు 32269,పురుషులు 31963, ఇతరులు 1,సంస్థాన్ నారాయణపురం మండలంలో 54 బూతులలో మొత్తం 39500 ఓటర్లలో 19868 పురుషులు,మహిళలు19672 ఉన్నారు.ఒక్కో పోలింగ్ బూత్‌కు ఒక ప్రిసెడింగ్ అధికారి ,ఒక సహాయ ప్రిసెడింగ్ అధికారి, ఇద్దరు పివోల చొప్పున మొత్తం 317 పోలింగ్ కేంద్రలకు 396 మంది పివోలు, 396మంది ఏపివోలు ,792 మంది ఓపివోలు,ఎన్నికల సిబ్బంది విధులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.ఈ ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించేందుకుగాను ఇద్దరు డిఎస్పిలు, నలుగురు సిఐలు, 20మంది ఎస్ఐలు,సుమారు 600మంది పోలీస్ సిబ్బంది,200మంది పారామిలటరీ బలగాలతో కట్టుదిట్టమైన భద్రత ఏర్పాట్లు చేసినట్లు సహాయ ఎన్నికల అధికారి పేర్కొన్నారు. నియోజకవర్గ వ్యాప్తంగా 65 పోలింగ్ కేంద్రాలను (32ప్రదేశాలు) సమస్యాత్మక కేంద్రాలుగా గుర్తించి అక్కడ ఎటువంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా ఓటర్లు ప్రశాంతంగా ఓటు హక్కును వినియోగించుకునేందుకుగాను పారామిలటరీ బలగాలను ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు.

# ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలి: తహసిల్దార్

**మునగాల (ప్రభాతవార్త):**

ఓటు హక్కును ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని తహసిల్దార్ ఆంజనేయులు కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఓటింగ్ శాతం పెంచేందుకు ప్రతి ఒక్కరూ ఓటు వేసి ఓటు హక్కును వినియోగించు కోవాలన్నారు. ప్రతి ఒక్కరూ బాధ్యతగా ఉన్నట్లయితే ఓటింగ్ శాతాన్ని పెంచవచ్చున్నారు.

# శాంతి భద్రతల విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు తప్పవు ఎస్ఐ సత్యనారాయణ

**- మండలంలో ప్రశాంత వాతావరణంలో ప్రజలు ఓటు హక్కు వినియోగించుకావాలి**

**తిరుమలగిరి, మే 12, ప్రభాతవార్త:** తిరుమలగిరి మండలంలోని ప్రజలు శాంతి భద్రతలకి విఘాతం కలిగించకుండా వారి ఓటు హక్కును వినియోగించుకోవాలని ఆయన కోరారు శాంతి భద్రతలకు ఎవరైనా ఆటంకం కలిగించిన వారి పట్ల కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. మండలం వ్యాప్తంగా 144 సెక్షన్ అమలులో ఉన్నందున గుంపులు గుంపులుగా 5గురు కంటే ఎక్కువ తిరగరాదని అన్నారు. ఓటర్లను ప్రలోబ పెట్టే డబ్బు, మద్యం ఇతర సంబంధిత వస్తువులు ఎవరైనా పంచితే వెంటనే సి.విజిల్ ఎచ్‌బి యాప్‌లో



అప్‌లోడ్ చేయుట కానీ డయల్ 100కి సమాచారం ఇవ్వాలని తెలిపారు. పోలింగ్ స్టేషన్‌లన పక్కన గృహాలు ఉన్నవారు వారి ఇంటి వద్ద గుంపులు గుంపులుగా ఉండనివ్వకూడదని వారికి ముందస్తుగా సమాచారం ఇచ్చారు. ఎవరైనా శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే వారిపై కఠిన చర్యలు ఉంటాయని ఆయన తెలిపారు.

# ఘనంగా మాతృదినోత్సవ వేడుకలు

**చౌటుప్పల్, మే 12 (ప్రభాతవార్త)**

చౌటుప్పల్‌లోని గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ ఆధ్వర్యంలో ఆదివారం మాతృదినోత్సవ వేడుకలను కన్నుల పండుగగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి మిఠాయిలు పంపిణీ చేశారు. వేడుకల్లో గాంధీ గ్లోబల్ ట్రస్టు ఛైర్మన్ వెన్‌రెడ్డి సంధ్య, బొబ్బిళ్ల సంధ్య, పోలోజు శ్రీలత, మునుకుంట్ల పద్మావతి, సుజాత, సింగిరెడ్డి రజిత, ఉయ్యాల నవనీత, బద్దం స్వప్న, పోలోజు జ్యోతి, జాన్సీరాణి, రాజపేట శ్రీలత, చెరుకు పారిజాత, చెరుకు శారద తదితరులున్నారు.

# పోలింగ్‌కు సర్వం సిద్ధం

**అనంతగిరి (ప్రభాతవార్త):**

నేడు జరిగే పార్లమెంటరీ లోక్సభ ఎన్నికలకు పోలింగ్ కేంద్రాలు సర్వం సిద్ధం చేసినట్లు ఎమ్మార్వో రవికుమార్ తెలిపారు. మండలంలో 20 గ్రామాల్లో 33 పోలింగ్ బూతులు ఉన్నట్లు తెలిపారు. మండల వ్యాప్తంగా 25527 ఓటర్లు ఉన్నారు అని ఏఈఆర్‌వో రవికుమార్ తెలిపారు. పోలింగ్ కేంద్రాల్లో అన్ని రకాల సౌకర్యాలను ఏర్పాటు చేసినట్లు, అన్ని కేంద్రాలలో సీసీ కెమెరాల పర్యవేక్షణలో పోలింగ్ నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ఓటర్లందరూ ఎలాంటి సమస్యలు సృష్టించకుండా ప్రశాంతవంతమైన వాతావరణంలో ఓటు హక్కును వినియోగించుకోవాలన్నారు.

# పార్లమెంట్ ఎన్నికలకు ఏర్పాట్లు పూర్తి

**మొత్తం 40 పోలింగ్ బూతులుమండలంలో 33,473 మంది ఓటర్లుఉదయం 7గంటలనుండి సాయంత్రం 6 గంటలవరకు పోలింగ్**

*పెన్‌పహాడ్,12మే,ప్రభాతవార్త:*



నేడు జరుగనున్న పార్లమెంట్ ఎన్నికలకు ఏర్పాట్లు పూర్తయినట్లు ఎంపిడివో జె.వెంకటేశ్వర్‌రావు తెలిపారు. ఆదివారం ఆయన తెలిపిన వివరాల ప్రకారం మండలంలో మొత్తం 33,473 మంది ఓటర్లు ఉన్నారు. అందులో పురుషులు 16,351, మహిళలు 17,122 మంది మండలంలోని గ్రామాలలో బూత్ నెంబర్ 134నుండి 173 వరకు ఏర్పాటు చేసిన 40 పోలింగ్ బూత్‌లలో ఓటు హక్కును వినియోగించుకోనున్నారని,అందుకుగాను



24 మంది రూట్ ఆఫీసర్లు ,నలుగురు సెక్టోరియల్ అధికారులు , ప్రతి పోలింగ్ స్టేషన్‌లో పిఓ, ఏపిఓలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.ఈ పోలింగ్ దయం 7గంటలనుండి సాయంత్రం 6 గంటలవరకు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.పోలింగ్ బూత్‌లలో ఓటర్లకు కావల్సిన మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు.కాగా పోలింగ్ నిర్వహణలో పాల్గొన్న సిబ్బంది వారి సామాగ్రితో పోలింగ్ బూతలుకు హాజరయ్యారు.ఎన్నికల్లో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా ప్రతి బూత్ వద్ద ఎస్ఐ పెరిక రవీందర్ ఆధ్వర్యంలో పోలీసులను ఏర్పాటు చేసినట్లు సమస్యాత్మక గ్రామాలపై నిఘా ఏర్పాటు చేసినట్లు తెలిపారు.అంతేకాకుండా పోలింగ్ బూతుల్లో సిసి కెమోరాలను ఏర్పాటు చేసినట్లు అధికారులు తెలిపారు.

# పార్లమెంట్ ఎన్నికలకు సర్వం సిద్ధం

*వలిగొండ ప్రభాతవార్త:*



వలిగొండ మండలంలో నిర్వహించే పార్లమెంట్ ఎన్నికలకు సర్వం సిద్ధం చేశామని సహాయ రిటర్నింగ్ ఆఫీసర్ ఆదివారం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మండలంలోని ఏడు సెక్టార్లుగా విభజించి ఒక్కొక్క సెక్టార్‌కు సెక్టార్ ఆఫీసర్‌ను నియమించామని, ఓటర్ల కోసం గ్రామాల వారిగా మొత్తం 65 పోలింగ్ స్టేషన్‌లను ఏర్పాటు చేశామని, ఒక్కో పోలింగ్ స్టేషన్‌కు నలుగురు ఎన్నికల సిబ్బంది విధులు నిర్వహిస్తారని తెలియజేశారు. ఎన్నికల సిబ్బందికి సహకరించడానికి బిఎల్ఓ, పంచాయతీ కార్యదర్శితో పాటు



పంచాయతీ సిబ్బంది, వైద్య ఆరోగ్య సిబ్బంది అందుబాటులో ఉండే విధంగా చర్యలు తీసుకున్నామని తెలిపారు. మండల వ్యాప్తంగా 51,400 మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నారని పేర్కొన్నారు. ఓటర్లకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా పోలింగ్ కేంద్రాలల్లో త్రాగునీటి సదుపాయం కల్పించడంతో పాటు ఆశా వర్కర్లు ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉండేలా చర్యలు చేపట్టామన్నారు. అదేవిధంగా మండలంలోని మూడు గ్రామాలలో ప్రత్యేక పోలింగ్ స్టేషన్ ఏర్పాటు చేశారు. సంగెం గ్రామంలో మహిళా పోలింగ్ స్టేషన్, మాదాపురం గ్రామంలో దివ్యాంగుల పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేసి మరిన్ని సౌకర్యాలు కల్పించామని, ఎండ నుండి రక్షణ కోసం ఓటర్లకు టెంటు సౌకర్యం కల్పిస్తున్నట్లుగా ఆయన తెలిపారు.

## శ్రీ భగవద్ రామానుజుల వారి 1007వ తిరునక్షత్ర మహోత్సవం

*రాజాపేట ప్రభాతవార్త:*

రాజాపేట మండలం రఘునాధపురం కోరికలు తీర్చే శ్రీదేవి భూదేవి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో ఆదివారం పంచమి ఆరుద్ర నక్షత్రాన్ని పురస్కరించుకొని శ్రీ త్రిదండి చిన్న శ్రీమన్నారాయణ రామానుజ జీయర్ స్వామివారి మంగళ శాసనాలతో ఆలయ అర్చకులు శ్రీ సాయి కిరణ్ చార్యులు, జగదాచార్యులు శ్రీ భగవద్ రామానుజచార్య స్వామివారి తిరునక్షేత్రోత్సవం 1007వ జయంతి పర్వదినం సందర్భంగా తిరునక్షత్ర మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఆలయ అర్చకులు సాయి కిరణ్ చార్యులు ముందుగా విశ్వక్సేన ఆరాధన అనంతరం శ్రీ భగవత్ రామానుజుల పంచలోహ మూర్తికి తిరుమంజన సేవ స్నాపన పంచామృతాలతో వేదమంత్రోచ్ఛనులతో ప్రత్యేక అభిషేకాలు ఘనంగా నిర్వహించారు. అనంతరం నూతన వస్త్రాలతో పూలమాలలతో శ్రీ స్వామవారిని శోభాయ మానంగా అలంకరించి సువర్ణ పుష్పాలతో అష్టోత్తర శతనామార్చనలు, సహస్రనామార్చనలు, ప్రత్యేక పూజా కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు భక్తులకు తీర్థప్రసాదాలు వితరణ చేశారు. ఆలయ కమిటీ సభ్యులు, వికాస తరంగిణి భక్తులు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.





## మిర్యాలగూడ వార్త

**మెతే, పెన్‌పహాడ్, సూర్యపేట,ఆత్మకూర్,**

# తండ్రికి తలకొరివి పెట్టిన తనయ

*తుర్కపల్లి ప్రభాతవార్త:*



తండ్రి చనిపోవడంతో తండ్రికి తనయ తలకొరివి పెట్టిన సంఘటన తుర్కపల్లి మండల కేంద్రంలో ఆదివారం చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే మండల కేంద్రానికి చెందిన పిడుగు అశోక్ శనివారం సాయంత్రం ఇంట్లో ఎవరు లేని సమయంలో ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డారు. ఆదివారం ఉదయం అతను ఇంట్లో నుంచి రాకపోవడంతో చుట్టుపక్కల జనం చూసేసరికి ఇంటిలోంచి దుర్వాసన రావడంతో వారు తలుపులను పగలగొట్టి చూసేసరికి ఆత్మహత్య చేసుకొని చనిపోయి ఉన్నాడు. సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు కేసు నమోదు చేసుకొని మృత దేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం భోనగిరి ఏరియా ఆసుపత్రికి తరలించారు. మృతుడికి ఇద్దరు ఆడపిల్లలు ఉన్నారు. మృతుడి భార్య సంవత్సరాల క్రితం భార్య చనిపోవడంతో ఆ ఇద్దరి కూతుర్లను అతడే పోషిస్తున్నాడు. గత నాలుగు రోజుల క్రితం ఇద్దరు కూతుర్లు తమ అమ్మమ్మ ఇంటికి వెళ్లడంతో ఇంట్లో ఎవరు లేని సమయంలో అశోక్ ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. అతనికి మగ పిల్లలు లేని కారణంగా అంత్యక్రియల సమయంలో అతనికి తన పెద్ద కుమార్తె శ్రీజ అంత్యక్రియలు నిర్వహించింది. అక్కా చెల్లెళ్లు శ్రీజ, మేఘన అంత్యక్రియల సమయంలో వారి రోదనలు చూసి గ్రామస్తులు బంధువుల శోకసముద్రంలో మునిగిపోయారు. గతంలో తల్లి చనిపోవడంతో ఇప్పుడు తండ్రి చనిపోవడంతో అనాథలుగా మారామని వారి రోదనలు ప్రతి ఒక్కరిని కంటతడ పెట్టే విధంగా చేసింది.

# యాదాద్రిలో శ్రీ జగద్గురు ఆదిశంకరాచార్య జయంతి

*యాదగిరిగుట్ట ప్రభాతవార్త:*



ప్రముఖ పుణ్యక్షేత్రం యాదాద్రి లక్ష్మి నరసింహ స్వామివారి ఆలయంలో శ్రీ జగద్గురు ఆదిశంకరాచార్య జయంతి కార్యక్రమం అత్యంత వైభవంగా నిర్వహించారు. వైశాఖ శుద్ధ పంచమి ఆది శంకరాచార్య జయంతి కార్యక్రమంలో భాగంగా ఆదివారం గణపతి పూజ కర్మసహ పుణ్యాహవాచనం శంకరాచార్య జయంతి పూజా కార్యక్రమం, అభిషేకం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో భాస్కరరావు, డీఈఓ ప్రధాన పురోహితులు, శివాలయ అర్చకులు, శివాలయ ఇన్చార్జ్ పాల్గొన్నారు.

# నేటి పోలింగ్‌కు ఏర్పాట్లు పూర్తి

## - మండలంలో 43 పోలింగ్ కేంద్రాలు, 35,818 మంది ఓటర్లు

*నేరేడుచర్లటౌన్ మే 12 ప్రభాతవార్త*

పార్లమెంట్ ఎన్నికలలో భాగంగా సోమవారం మండలంలో నిర్వహించే పోలింగ్ కేంద్రాల వద్ద పట్టణం, మండలంలో అధికారులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. మండలంలోని 17 గ్రామ పంచాయితీలలో మొత్తం 35,818 మంది ఓటర్లు ఉండగా వారు ఓటు హక్కును వినియోగించుకోవడానికి 43 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేసి 170 మంది సిబ్బందిని నియమించారు. ఎన్నికల సిబ్బందితోపాటు శాంతి భద్రతల పర్యవేక్షణ కోసం మొత్తం 75 మంది పోలీస్ సిబ్బందిని కేటాయించారు. ఇద్దరు ఎస్ఐలతోపాటు 8 మంది హెడ్ కానిస్టేబుల్స్, 13మంది పోలీసులు, కానిస్టేబుల్స్, 11 మంది పారామిలటరీ సిబ్బంది, హోం గార్డులు 41 మం దిని నియమించారు. ప్రతి పోలింగ్ బూత్‌లో పివో ఒకరు, ఏపివో ఒకరు, ఓపివో ఇద్దరిని నియమించగా, వీరితోపాటు పోలీస్ సిబ్బంది అదనంగా విధులు నిర్వహి



స్తారు. మండలంలోని మేడారం, పెంచికల్‌దిన్న, కల్లూరు గ్రామాలను సమస్యాత్మక గ్రామాలుగా గురి ్తంచారు. ఈ గ్రామాలలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలుజరగకుండా గట్టి బందోబస్తును ఏర్పాటు చేశారు. విధులు నిర్వహించే సిబ్బంది ఆయా పోలింగ్ కేంద్రాలకు సామాగ్రితో చేరుకున్నారు. పోలింగ్ కేంద్రాల వద్ద 144సెక్షన్ అమలులో ఉంటుందని, గుంపులుగా ఉండకూడదని అధికారులు సూచించారు. ఎని ్నకల సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఎప ్పటికప్పుడు పర్యవేక్షిస్తూ శాంతి భద్రతల పరిరక్షణకు చర ్యలు తీసుకుంటున్నట్లు ఎస్ఐ రవీందర్‌నాయక్ తెలిపారు.

# అమ్మకు వందనం

## వాసవి వనితా క్లబ్‌ల ఆధ్వర్యంలో మాతృమూర్తులకు పాదపూజ

*నేరేడుచర్లటౌన్ మే 12 ప్రభాతవార్త*

నేరేడుచర్లలో వాసవి వనితా క్లబ్‌ల ఆధ్వర్యంలో మాతృ దినోత్సవాన్ని ఆదివారం అత్యంత ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా స్థానిక అన్నపూర్ణ విశ్వేశ్వర ఆలయంలో తల్లిదండ్రులకు, పెద్దలకు పాదపూజ చేసి సన్మానించారు. వాసవి క్లబ్ అంతర్జాతీయ ఉపాధ్యక్షురాలు పెండ్లి రోజు సందర్భంగా ఫ్రూట్ కటింగ్ చేశారు.కీ.శే. చక్క భద్రయ్య జ్ఞాపకార్థం భార్య మంగతాయారమ్మ, కుమారులు చక్క లక్ష్మణ్, నాగేశ్వరరావులు మజ్జిగ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వాసవి మాతడిస్ట్రిక్ట్ వైస్ గవర్నర్ రాచకొండ విజయలక్ష్మి, ఇంటరే ్నషనల్ ప్రోగ్రామ్ కోఆర్డినేటర్ గరిణె అరుణ, ఆర్యవైశ్య మహిళ సంఘం రా ష్ట్ర ఉపాధ్యక్షురాలు గెల్లా కృష్ణవేణి,జోన్ చైర్మన్లు కొత్త లక్ష్మణ్, వీరవెల్లి శ్రీలత, వాసవి క్లబ్



అధ ్యక్షులు గెల్లి లక్ష్మినరసింహారావు, ప్రధాన కార్యదర్శి జూలూరు అశోక్, కోశాధికారి తాళ్లూరు శ్రీనివాస్,వనితా క్లబ్ అధ్యక్షురాలు గెల్లి లక్ష్మి ప్రసన్న, ప్రధాన కార్యదర్శి చెరుకు కవిత, కోశాధికారి జ్యోతి, సోమప్ప దేవాలయ మాజీ చైర్మన్ రాచకొండ శ్రీనివాస్, మాజీ అధ్యక్షులు కందిబండ శ్రీనివాస్, ఊటుకూరు నటరాజ్, పాల్వాయి గోపాలకృష్ణ, ఓరుగంటి శ్రీనివాస్, పోతుగంటి సత్యనారాయణ, పద్మ, చారి, కట్టమూరి మధు,నోముల రామారావు, ఉప్పల పుల్లయ్య, గెల్లి రాంప్రసాద్, ఈగ శ్రీను, పాల్వాయి ప్రభాకర్, దీపిక, చెరుకు రాము, గెల్లి సత్యనారాయణ, అనంతలక్ష్మి, బచ్చు నాగ భూషణం, విజయలక్ష్మి, గరిణె ధనలక్ష్మి, పాల్వాయి అన్నపూర్ణమ్మ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ రామకృష్ణ సాయి మందిరం ఆలయ హుండీ లెక్కింపు

*రాజాపేట ప్రభాతవార్త:*

రాజాపేట మండల కేంద్రంలోని శ్రీ రామకృష్ణ సాయి మందిరం ఆలయ హుండీ లెక్కింపు ఆదివారం నిర్వహించారు. ఆలయ ట్రస్ట్ అభివృద్ధి సేవా కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. రూ.27,876, వెండి వస్తువులు భక్తులు కానుకల రూపంలో మొక్కులు చెల్లించుకొని హుండీలో వేసినట్లు నిర్వాహకులు చెప్పారు. హుండీ లెక్కింపు కార్యక్రమంలో రిటైర్డ్ ఎంఈఓ బల్ల దామోదర్, రిటైర్డ్ ప్రధానోపాధ్యాయులు రాపోలు రామచంద్రారెడ్డి, బీర్రు సుదర్శన్, నమిల బాలకిషన్‌లు హుండీ లెక్కింపు నిర్వహించారు. ఈ సందర్భంగా వారికి ఆలయం తరపున ప్రత్యేకంగా కృతజ్ఞతలు చెప్పారు. అంతకుముందు ఆలయంలో వారు ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ అర్చక స్వాములు చలివేదుల వెంకట రామకృష్ణ ప్రసాద్ శర్మ గోత్రనామార్చనలతో అష్టోత్తర పూజలు నిర్వహించారు. ఆశీర్వచనం చేశారు. తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఆలయ ట్రస్ట్ సభ్యులు ఉప్పల రమేష్ తదితరులు పాల్గొన్నారు. హుండీ ద్వారా వచ్చిన డబ్బులను ఆలయ అభివృద్ధి కోసం, అవసరమైన పూజా సామాగ్రి కొనుగోలుకు వెచ్చించనున్నట్లు నిర్వాహకులు చెప్పారు. మొక్కులు



చెల్లించుకునేందుకు భక్తులు హుండీలో కానుకలు అధికంగా నగదు రూపంలో సమర్పించుకోవడం సంతోషంగా ఉందని, ఆలయ మహిమతో రోజురోజుకు భక్తుల సంఖ్య పెరిగిపోతుందని చెప్పారు. భక్తుల సహాయ సహకారాంతో మరిన్ని ఆధ్యాత్మిక సేవా కార్యక్రమాలను చేపట్టనున్నట్లు తెలిపారు.

# పోలింగ్ కేంద్రాలకు తరలిన ఎన్నికల సిబ్బంది

*మిర్యాలగూడ, మే 12 ప్రభాతవార్త*

ఈనెల 13న జరిగే పార్లమెంట్ ఎన్నికలు సమర్థవంతంగా నిర్వహించేందుకు జిల్లా ఎన్నిల అధికారి పూర్తి చేసినట్లు చేశారు.అదివారం మిర్యాలగూడ ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రాంగణంలోని డిస్ట్రిబ్యూషన్ రిసెప్షన్ కేంద్రం నుండి ఎన్నికల సిబ్బందిఈవీఎం మిషన్లు పోలింగ్ మెటిరియల్ తీసుకొని రూట్ల వారీగా తమకు కేటాయించిన పోలింగ్ కేంద్రాలకు తరలివెళ్లారు.మిర్యాలగూడ నియోజకవర్గ వ్యాప్తంగా మొత్తం 264 పోలింగ్ కేంద్రాలు ఏర్పాట్లు చేసినట్లు సహాయ ఎన్నికల అధికారిశ్రీనివాస్‌రావు తెలిపారు. కాగా మిర్యాలగూడ డిఆర్సి కేంద్రాన్ని పార్లమెంట్ ఎన్నికల సాధారణ పరిశీలకులు మనోజ్‌కు మార్‌మాణిక్‌రావు సూర్యవంశి పరిశీలించారు. ఈ



కార్యక్రమంలో తహశీల్దార్లు హరిబాబు, జవహర్‌లాల్, ఎంపిడిఓలు శేషగిరిశర్మ, పి.కరుణాకర్‌రావు, ట్రైనర్ గుడిపాటి కోటయ్య యాదవ్,అర్‌ఐలు రామకృష్ణ, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా స్థాయి అధికారులు అందరూ కలెక్టర్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కంట్రోల్ రూమ్ నుండి పర్యవేక్షించాలి

## – జిల్లా కలెక్టర్ జిల్లా ఎన్నికల అధికారి దాసరి హరిచందన



**నల్లగొండ, ప్రభాతవార్త, ప్రతినిధి:** పార్లమెంట్ ఎన్నికల పోలింగ్ సవ్యంగా నిర్వహించేందుకు జిల్లా స్థాయి అధికారులు అందరూ కలెక్టర్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కంట్రోల్ రూమ్ నుండి పర్యవేక్షించాలని జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల దాసరి చందన ఆదేవించారు. ఎక్కడ ఏలాంటి సంఘటనలు జరగకుండా సోమవారం నాటి పార్లమెంట్ ఎన్నికల పోలింగ్ ప్రశాంతంగా నిర్వహించేందుకుగాను వివిధ రకాల కమిటీలను ఏర్పాటు చేయడం జరిగిందని, ఈ బృందాలన్ని కంట్రోల్ రూమ్ నుండి ఎప్పటి కప్పుడు పరివేక్షించాలని అన్నారు. వారికి కేటాయించిన విధులను ఏలాంటి నిర్లక్ష్యం లేకుండా నిర్వహించాలని, ముఖ్యంగా మాన్ పవర్ మేనేజ్మెంట్, మాక్ పోలింగ్, వెబ్ కాస్టింగ్ తదితర అంశాలపై దృష్టి సారించాలన్నారు. ఈవీఎంల భద్రతకు అత్యంత ప్రాదాన్యత ఇవ్వాలని ఆదేశించారు. ప్రతి రెండు గంటలకు ఒక సారి ఇచ్చే పోలింగ్ శాతం వివరాలు అన్ని అసెంబ్లీ నియోజకవర్గాల వారిగా, సెక్టార్ల వారిగా సేకరించి కంట్రోల్ రూమ్ నుండి పోలింగ్ శాతాన్ని తయారు చేయాల్సిందిగా ఆదేశించారు. సెక్టోరల్ అధికారుల నంబర్లతో పాటు, ప్రతి పోలింగ్ కేంద్రంలో జరుగుతున్న విషయాన్ని వెచ్ కాస్టింగ్ ద్వారా గమనించాలని అన్నారు. 13వ తేదీ సాయంత్రం 6 గంటల నుండి అన్ని రూట్లు ట్రాక్ చేయాలని, పోలైన ఈవీఎంలన్నీ అని శెట్టి దుప్పలపల్లిలోని స్ట్రాంగ్ రూమ్‌కి వచ్చే విధంగా చూడాలని ఆదేశించారు. ముఖ్యంగా పోలింగ్ కేంద్రాలలో కనీస సౌకర్యాలు ఏర్పాటు చేయాలని అలాగే ఆశ, అంగన్వాడీల సహకారాన్ని తీసుకోవాలని, క్యూల నిర్వహణ వంటి అంశాలలో పోలీసులకు సహకరించి విధంగా ఏర్పాటు చేయలాని చెప్పారు. ఎన్నికల పోలింగ్ ముగిసే వరకు ఎఫ్ఎస్‌టి, ఎస్ఎస్‌టి బృందాలు పూర్తి అప్రమత్తంగా ఉండాలని, రాత్రి మొత్తం తిరగాలని అన్నారు. వర్షం వచ్చిన పోలింగ్ కేంద్రాలలో ఇబ్బంది లేకుండా తీర్చిదిద్దాలని స్ట్రాంగ్ రూమ్ వద్ద అవసరమైనంత మంది హమాలీలను ముందే సిద్ధం చేసుకోవాలని ఆదేశించారు. జిల్లా రెవెన్యూ అధికారి డి. రాజ్యలక్ష్మి జిల్లా అధికారులు ఈ సమీక్ష సమావేశానికి హాజరయ్యారు.



# ప్రతి ఒక్కరు ఓటు వేసి ఓటును సద్వినియోగం చేసుకోవాలి

## - తహసిల్దార్ జ్యోతి

*మేళ్లచెరువు మే 12 ప్రభాతవార్త*

మండలంలోని అన్ని గ్రామాలలో ఆదివారం పోలింగ్ కేంద్రాలను, ఏర్పాట్లను తహసిల్దార్ జ్యోతి పరిశీలించారు. ఈ సందర ్భంగా తహసిల్దార్ మాట్లాడుతూ మండలంలోని ఓటర్లంతా ప్రతి ఒక్కరు ఓటువేసి తమ ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఎన్ని పనులు ఉన్నప్పటికీ పవిత్రమైన ఓటు హక్కును నిర్ల క్ష్యం చేయవద్దని, తప్పనిసరిగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని కోరారు. మండలంలో అని ్న గ్రామాలలో 42 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశామని, 33,878 మంది ఓటర్లు ఉన్నారని తెలిపారు. మేళ్లచెరువు మండలంలో 97 శాతం నుంచి 100 శాతం వరకు పోలింగ్ జరగాలన్నారు. పోలింగ్ సిబ ్బంది, ఎన్నికల అధికారులు, అన్ని శాఖల ప్రభుత్వ ఉద్యోగులు బాధ్యతాయుతంగా, శ్రద్దగా ఓర్పుతో పని చేయాలని కోరారు. వృద్దులకు, వికలాంగులకు సహకరంచాలన్నారు. ప్రజా ప్రతినిధులు, అన్ని పార్టీల నాయకులు, కార్యకర్తలు, ఓటర్లు ఎన్నికలు ప్రశాంతంగా జరిగేందుకు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ఉదయం 7నుంచి సాయంత్రం 6 వరకు అన్ని పోలింగ్ కేంద్రాలలో ఎన్నికలు, పోలింగ్ విధానం క్రమశిక్షణగా జరగాలని కోరారు. ఈ కార్యక్రమాలలో పలువురు ఎన్నికల అధికారులుపాల్గొన్నారు.

# సర్వం సిద్ధం చేసిన అధికారులు

పోలింగ్ సామాన్లతో గ్రామాలకు చేరిన సిబ్బంది

ప్రతి బస్సుకు జీపీఎస్ ట్రాకింగ్

సమస్యాత్మక బూత్‌లపై పోలీసు శాఖ ప్రత్యేక దృష్టి

కేంద్ర, రాష్ట్ర బలగాలతో ప్రత్యేక బందోబస్తు

భువనగిరి పార్లమెంట్‌కు పోటీప పడుతున్న **39** మంది అభ్యర్థులు

ఓటు హక్కును వినియోగించుకోనున్న **18,08,585** మంది

ఈవీఎంలలో నిక్షిప్తం కానున్న అభ్యర్థుల భవితవ్యం










**భువనగిరి, ప్రభాతవార్త :** పార్లమెంట్ ఎన్నికల కీలక ఘట్టం అయిన ఓట్ల పండుగ సమయం సిద్ధమైంది. నేటి ఉదయం ఏడు గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు జరగనున్న పోలింగ్ సిబ్బంది నిర్వహణకు సర్వం ఏర్పాట్లు జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ హనుమంతు కే.జెండగే ఏర్పాట్లు పూర్తి చేశారు. 21,41 పోలింగ్ కేంద్రాల్లో ఎన్నికలు జరగనుండగా .. అందుకు అవసరం అయిన 10,140 మంది పోలింగ్ సిబ్బందిని నియమించారు. అందుకు అవసరమైన శిక్షణ సైతం పూర్తి చేయించి పోలింగ్ నిర్వహణలో భాగంగా ఏర్పాటు చేసిన బస్సుల్లో గ్రామాలకు తరలించారు. పార్లమెంట్ పరిధిలో 852 సమస్యాత్మక గ్రామాలను గుర్తించడం జరిగింది. వాటిపై కేంద్ర బలగాలతో ప్రత్యేక దృష్టి సారించి పోలీసు యంత్రాంగం గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు. పోలింగ్ కేంద్రాలకు చేరే బస్సులకు జీపీఎస్ ట్రాకింగ్ ఏర్పాటు చేసి ఎప్పటికప్పుడు ఎన్నికల రిటర్నింగ్ అధికారి జిల్లా కలెక్టర్ ప్రత్యేక దృష్టి సారించి సంబంధిత అధికారులపై ఎప్పటికప్పుడు మానిటరింగ్ చేస్తున్నారు. ఎక్కడ ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసు డిప్యూటీ కమీషనర్ రాజేష్‌చంద్ర అందుకు సంబంధించిన పోలీసు సిబ్బంది పోలింగ్ కేంద్రాలకు తరలించి గట్టి నిఘా ఏర్పాటు చేశారు. ఎన్నికల నిబంధనలను విస్మరిస్తే బాధ్యులు ఏ స్థాయిలో ఉన్నా ఉపేక్షించకుండా ఉక్కుపాదం మోపేందుకు క్షేత్రస్థాయిలోని పోలీసు అధికారులకు స్పష్టమైన ఆదేశాలను ఆయన జారీ చేశారు. భువనగిరి పార్లమెంట్ పరిధిలో బీజేపీ నుంచి బూర నర్సయ్యగౌడ్, బీఆర్ఎస్ నుంచి క్యామ మల్లేశం, కాంగ్రెస్ పార్టీ నుంచి చామల కిరణ్‌కుమార్‌రెడ్డి, సీపీయం నుంచి ఎం.డీ.జహంగీర్‌తో పాటు మరో 29 మంది అభ్యర్థులు పోటీలో ఉన్నారు. ఎక్కడ ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు ఏర్పడినా ఎదుర్కొనేందుకు, అందుకు అవసరమైన పోలీసు యంత్రాంగాన్ని డిప్యూటీ పోలీసు కమీషనర్ ప్రత్యేక దృష్టి సారించారు. ఇదిలా ఉండగా ఈ పార్లమెంట్ నియోజకవర్గం పరిధిలో ఇబ్రహీంపట్నం, మునుగోడు, నకిరేకల్, తుంగతుర్తి, భువనగిరి, ఆలేరు, జనగామ అసెంబ్లీ పరిధిలోని 18,08,585 మంది నేడు ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు జరిగే పోలింగ్ కేంద్రాల్లో ఎటువంటి సమస్యలు తలెత్తకుండా ప్రత్యామ్నాయ చర్యలు తీసుకోవాలని ఎన్నికల రిటర్నింగ్ అధికారి క్షేత్రస్థాయిలోని అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. పోటీలో ఉన్న అభ్యర్థుల భవితవ్యం ఈవీఎంలో నిక్షిప్తం కానున్నాయి.

## ఓట్ల లెక్కింపు కేంద్రంలో ఏర్పాట్లను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ హరిచందన



**నల్లగొండ, ప్రభాతవార్త, ప్రతినిధి:** నల్లగొండ పట్టన సమీపంలోని అనిశెట్టి దుప్పలపల్లి వద్ద ఉన్న గోదాములో పార్లమెంట్ ఎన్నికల ఓట్ల లెక్కింపుకై ఏర్పాటు చేసిన కౌంటింగ్ కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ దాసరి హరిచందన ఆదివారం తనిఖీ చేశారు. ఓట్ల లెక్కింపుకు ఏర్పాటు చేసే టేబుళ్లు, బ్యారికేడింగ్, ఏజెంట్లు బ్యారెడింగ్, భద్రత తదితరాలను పరిశీలించారు. అంతేకాక ఓట్ల లెక్కింపుకు రెండు రోజుల ముందు నుండి కేంద్ర ఎన్నికల సంఘం పరిశీలకులు, రిటర్నింగ్ అధికారితో పాటు, సహాయ రిటర్నింగ్ అధికారులు అందరూ అక్కడే బస చేసేందుకు వసతి చూడాలని ఆదేశించారు. జిల్లా కలెక్టర్ వెంట జిల్లా రెవెన్యూ అధికారి డి. రాజ్యలక్ష్మి, డిఆర్‌డిఏ నాగిరెడ్డి, నల్లగొండ ఆర్డీవో రవికుమార్, పంచాయతీ రాజ్ ఈ భూమన్న, తదితరులు ఉన్నారు.



## పోలింగ్ కేంద్రాలకు తరలిన సిబ్బంది






డిస్ట్రిబ్యూషన్ సెంటర్‌ను పరిశీలించిన పార్లమెంట్ ఎన్నికల అబ్జర్వర్ సూర్యవంశీ

**296** పోలింగ్ కేంద్రాలకు పీఓ, ఏపీవో, ఇద్దరు ఓపీఓల బృందం

సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలకు మైక్రో అబ్జర్వర్‌లు

యూత్ మోడల్ పోలింగ్ స్టేషన్ పరిశీలించి ఆర్డిఓను అభినందించిన జిల్లా కలెక్టర్

**కోదాడ రూరల్,ప్రభాతవార్త:** కోదాడ అసెంబ్లీ నియోజకవర్గంలో 296 పోలింగ్ స్టేషన్‌లకు కేంద్రానికి నలుగురు చొప్పున సిబ్బంది బృందాలు ఎన్నికల సామాగ్రి పంపిణీ కేంద్రం నుండి తరలి వెళ్లాయి. 25 సెక్టార్లలో ఆర్టీసీ బస్సుల ద్వారా పోలింగ్ సిబ్బందిని గట్టి బందోబస్తు నడుమ తరలించారు. 296 మంది ప్రొసీడింగ్ అధికారులు 296 మంది సహాయ ప్రొసిడింగ్ అధికారులు, 592 మంది ఓపీఓలు వీటితో పాటు రిజర్వులో 60 మంది పీఓలు, 60 మంది ఏపీఓలు, 120 మంది ఓపీఓలుతో పాటు వందమందికి పైగా మైక్రో అబ్జర్వర్లతో పాటు ప్రతి బూత్‌కు ఇద్దరు చొప్పున పోలీసులు తరలివెళ్లారు. కోదాడ ఆర్డీఓ సిహెచ్.సూర్యనారాయణ డిస్ట్రిబ్యూషన్ సెంటర్‌లో ఎన్నికల సిబ్బందికి అన్ని ఏర్పాట్లు చేశారు. సమర్థవంతంగా పనిచేయడంతో నాలుగు గంటలలోపే బస్సులన్నీ ఆయా రూట్లలో సిబ్బందితో తరలి వెళ్లాయి. వర్షం వచ్చినప్పటికీ ఎటువంటి అంతరాయం లేకుండా ఎన్నికల ఏర్పాట్లు నిర్వహించారు. ఎన్నికల సిబ్బంది సామాగ్రి పంపిణీ కేంద్రాన్ని నల్లగొండ పార్లమెంట్ ఎన్నికల అబ్జర్వర్ మాణిక్యరావు, మనోజ్ కుమార్, సూర్య వంశీ, జిల్లా కలెక్టర్ వెంకట్రావు ఆకస్మికంగా తనిఖీ చేశారు. సిబ్బందిని వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఎన్నికల ఏర్పాట్లపై సంతృప్తి వ్యక్తం చేశారు.

### ఆకట్టుకుంటున్న యూత్ మోడల్ పోలింగ్ స్టేషన్

యువ ఓటర్లను చైతన్య పరిచేందుకు ఎలక్షన్ కమిషన్ ప్రతి నియోజకవర్గంలో ఒక యూత్ మోడల్ పోలింగ్ స్టేషన్‌ను ఏర్పాటు చేయాలని ఆదేశించింది. ఇందులో భాగంగా కోదాడ పట్టణంలోని హుజూర్నగర్ రోడ్‌లో ఎస్ఆర్ఎం స్కూల్‌లో యూత్ మోడల్ పోలింగ్ స్టేషన్‌ను స్థానిక ఎన్నికల అధికారులు ఏర్పాటు చేశారు. మోడల్ పోలింగ్ స్టేషన్‌ను పార్లమెంట్ ఎన్నికల పరిశీలకులు మనోజ్ కుమార్, మాణిక్యరావు, సూర్య వంశీ, జిల్లా కలెక్టర్ వెంకట్రావు, ఎస్పీ రాహుల్ హెగ్డే పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. మోడల్ పోలింగ్ స్టేషన్ ముస్తాబుకు కోదాడ ఆర్డిఓను అభినందించారు. వీటితో పాటు మహిళా ఓటర్లను చైతన్యపరిచేందుకు చిలుకూరులో దివ్యాంగులను చైతన్య పరిచేందుకు అనతంగిరి మండలం శాంతినగర్‌లో ప్రత్యేక పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు ఎన్నికల అధికారులు తెలిపారు. సోమవారం పోలింగ్ ప్రక్రియను ప్రారంభించేందుకు ఎన్నికల సిబ్బంది తమకు కేటాయించిన గ్రామాల్లో పోలింగ్ బూత్‌లకు చేరుకొని ముమ్మర ఏర్పాట్లు నిర్వహిస్తున్నారు.

# నల్లగొండ ఎంపి ఎన్నికకు అన్ని ఏర్పాట్లు పూర్తి

- నియోజకవర్గంలో 308 బూత్‌లు
- ఎన్నికల విధుల్లో 308 పివోలు, ఏపివోలు, 616 ఓపివోలు
- కేటాయించిన ప్రాంతాలకు సామాగ్రితో తరలి వెళ్లిన సిబ్బంది
- పోలింగ్ ప్రశాంతంగా జరిగేందుకు పోలీస్, కేంద్ర బలగాలతో ప్రత్యేక రక్షణ ఏర్పాట్లు

*హుజూర్‌నగర్‌టౌన్ మే 12 ప్రభాతవార్త*



సోమవారం జరిగే నల్లగొండ ఎంపి ఎన్నికలలో భాగంగా హుజూర్‌నగర్ నియోజకవర్గవ్యాప్తంగా ఉన్న 2,51,444 మంది ఓటర్లు ఉండగా ఇందులో 1,21,956 మంది పురుషులు, 1,29,471 మంది స్త్రీలు, 17 మంది



ట్రాన్స్ జెండర్ ఓటర్లు ఓటు వేసేందుకు మొత్తం 308 పోలింగ్ బూత్‌లు ఏర్పాటు చేసినట్లు జిల్లా సహా య ఎన్నికల అధికారి వి.శ్రీనివాసులు ఆదివారం తెలిపారు. హుజూర్‌నగర్ పట్టణంలోని వ్యవసాయ గోదాంలో ఎన్నికల సిబ్బందికి అవసరమైన ఈవిఎంలు, వివి పాట్‌లు, ఇతర ఎన్నికల సామాగ్రిని ఎన్నికల విధుల కోసం నియమించబడ్డ అధికారులకు అందజేసినట్లు ఆయన తెలిపారు. మొత్తం 29 రూట్లుగా ఎన్నికల కేంద్రా లు ఉన్నాయని అందుకోసం 29 మంది రూట్ ఆఫీసర్స్, సెక్టార్ ఆఫీసర్లు, పోలీస్ రూట్ ఆఫీసర్లను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అలాగే నియోజకవర్గంలోని 30 8 బూత్‌లలో ఎన్నికల విధులు నిర్వహించేందుకు 308 మంది పివోలు, ఏపివోలు 616 మంది ఓపివోలు నియమించినట్లు ఆయన తెలిపారు. అలాగే నియోజక వర్గంలో సమస్యాత్మకమైన ఎన్నికల కేంద్రాలుగా మొత్తం 45 బూత్‌లను గుర్తించి ఇక్కడ ఎటువంటి హింసాత్మకమైన చర్యలు జరగకుండా ప్రశాంతమైన వాతావరణంలో ఎన్నికలు నిర్వహించేందుకు 700 మంది సివిల్ పోలీసులతో పాటు తమిళనాడు, అరుణాచల్‌ప్రదేశ్ తదితర ప్రాంతాలకు చెందిన రిజర్వ్ బలగాలను ప్రత్యే కంగా ఎన్నికల బందోబస్త్ కోసం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ ఎంపి ఎన్నికలను ఒక అడిషనల్ ఎస్పీ బందోబస్త్ బాధ్యతలను పర్యవేక్షిస్తారని, ఒక డిఎస్పీ, 9 మంది సిఐలు, 6 గురు ఎస్ఐలు నియోజకవర్గవ్యాప్తంగా ఉన్న 7 మండలాలైన హుజూర్‌నగర్, మఠంపల్లి, మేళ్లచెరువు, చింతలపాలెం, నేరేడుచర్ల, పాలకీడు, గరిడేపల్లిలలో ప్రశాంతంగా ఎన్నికలు జరిగేందుకు రక్షణ బాధ్యతలు పర్యవేక్షిస్తారని తెలిపారు. అన్ని ప్రాంతాలలో వెళ్లే సిబ్బందికి అవసరమైన సామాగ్రిని అందజేసి ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన బస్‌లలో పోలీస్ ఎస్కార్ట్‌గా పోలింగ్ బూత్‌లకు పంపించామని తెలిపారు. ఆదివారం రాత్రి ఎన్నికల సిబ్బంది అక్కడ ఉండేందుకు ఏర్పాట్లు స్థానిక పంచాయితీ అధికారులు, బిఎల్‌వోలతో వసతి, భోజన సౌకర్య ం ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. ఎన్నికల సిబ్బంది సోమవారం ఉదయం 7 గం.ల నుంచి సాయంత్రం 6గం.ల వరకు ఎన్నికల విధులలో పాల్గొని పోలింగ్ పూర్తి చేస్తారని తెలిపారు. పోలింగ్ సిబ్బందికి ఎన్నికల సామాగ్రి అందజేసే పంపిణీ కేంద్రాన్ని ఎన్నికల పరిశీలకులు మనోజ్‌కుమార్ మాణిక్‌రావు సూర్యవంశీ ఈ సందర్భంగా పరిశీలించి పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ నాగార్జునరెడ్డి, మున్సిపల్ కమీషనర్ కె.శ్రీనివాసరెడ్డి, డిప్యూటి తహసిల్దార్ కమలాకర్, సిఐ జి.చరమందరాజు, సెక్టార్ అధికారులు, మైక్రో అబ్జర్వర్‌లు, కేంద్ర రిజర్వ్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా మట్టపల్లి శ్రీలక్ష్మీనరసింహస్వామి నిత్య కళ్యాణం

*మఠంపల్లి మే 12 ప్రభాతవార్త*

ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మట్టపల్లి లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో శ్రీరాజ్యలక్ష్మి చెంచలక్ష్మీ సమేత శ్రీలక్ష్మీనరసింహస్వామి నిత్య కళ్యాణంను అర్చకులు శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆదివారం ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి కళ్యాణ తంతు కార్యక్రమాన్ని వం దలాది మంది భక్తుల నడుమ అర్చకులు శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు కళ్యాణాన్ని తిలకించి పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ అనువంశిక ధర్మకర్తలుచెన్నూరు మట్టపల్లిరావు, విజయ్‌కుమార్, కార్యనిర్వాహణ అధికారి సిరికొండ నవీన్, అర్చకులు రామాచార్యులు, పద్మనాభాచార్యులు, బదరీనారాయణచార్యులు, లక్ష్మినర్సింహమూర్తి, ఆంజనేయాచార్యులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## పార్లమెంటు ఎన్నికలకు పోలింగ్ బూత్‌లలో ఏర్పాట్లు

*ఆత్మకూర్(ఎస్),12మే,ప్రభాతవార్త:*

పార్లమెంట్ ఎన్నికలకు అభ్యర్థులకు ఓటర్లు ఓటు వేసేందుకు అధికారులు పోలింగ్ బూతులు ఏర్పాటు చేశారు.ఆత్మకూరు మండలంలో దాదాపు అన్ని గ్రామాలలోని పాఠశాలల్లో బూతులు ఏర్పాటు చేసి ఓటర్లకు తగిన సౌకర్యాలు ఏర్పాటు చేశారు.మండలంలో మొత్తం ఓటర్లు 41694 ఉండగా, అందులో మహిళలు 21756,పురుషులు 21408 ఉన్నారు.మండలం మొత్తం 51 పోలింగ్ కేంద్రాలు ఉండగా, అందులో పోలింగ్ ఆఫీసర్లు 51మంది, ఏపివోలు , ఓపివోలు 102, బిఎల్ఓలు 51 మంది విధులు నిర్వహించనున్నారు.మండలంలో6,14,15,16 నాలుగు సెక్టార్లుగా విభజించి పర్యవేక్షణ నిర్వహించినట్లు తహసీల్దార్ వినోద్‌కుమార్ తెలిపారు.6వ సెక్టార్‌కు ఇరిగేషన్ డిఈ నగేష్,14వ సెక్టార్‌కు వ్యవసాయ అధికారి దివ్య, 15 వ సెక్టార్‌కు జెడ్పీహెచ్ఎస్ గట్టికల్ ప్రధానోపాధ్యాయులు వెంకటరమణ, 16వ సెక్టార్‌కు ఇరిగేషన్ ఏఈ రామారావులు సెక్టార్ అధికారులుగా విధులు నిర్వహించనున్నారు.

## ప్రభుత్వ ఐటీఐ కళాశాలలో ఎన్నికల సామాగ్రి పంపిణీ

*హాలియా, మే 12, ప్రభాతవార్త:*




హాలియా ప్రభుత్వ ఐటీఐ కళాశాలలో ఎన్నికల సామాగ్రి పంపిణీ చేసినట్లు రిటర్నింగ్ అధికారి శ్రీనివాస్ తెలిపారు. ఆదివారం హాలియాలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ నాగార్జునసాగర్ నియోజకవర్గంలో 306 పోలింగ్ కేంద్రాలు ఉన్నాయన్నారు. 34 సెక్టార్లుగా విభజించి 1400 మంది పోలింగ్ సిబ్బందితో పాటు పోలీస్ బలగాలను నియమించమన్నారు. పోలింగ్ సమయం ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు ఓటు హక్కు వినియోగించుకోవచ్చన్నారు. ఓటు కార్డుతో పాటు ఏదైన గుర్తింపు కార్డు వెంట తెచ్చుకోవాలన్నారు. 306 పోలింగ్ కేంద్రాలలో లైవ్ వెబ్ కాస్టింగ్ ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. దాని ద్వారా పోలింగ్ కేంద్రాలలో ఏమీ జరుగుతుందనే విషయం అసెంబ్లీ సెగ్మెంట్ కార్యాలయంతో పాటు కలెక్టర్, సీఈవో కార్యాలయ కంట్రోల్ రూమ్‌లో తెలుస్తుందన్నారు. 46 పోలింగ్ కేంద్రాలు సమస్యాత్మక మైనవిగా గుర్తించగా 41 మంది మైక్రో అబ్జర్వేషన్లను నియమించామన్నారు. ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని కోరారు.




## సెంటినరీ బాప్టిస్ట్ చర్చ్ ఆధ్వర్యంలో ఘనంగా మదర్స్ డే వేడుకలు

*వేములపల్లి ప్రభాతవార్త:*



తల్లుల దినోత్సవాన్ని పురస్కరించుకొని ఆదివారం మండల కేంద్రంలోని సెంటినరీ బాప్టిస్ట్ చర్చ్ ఆధ్వర్యంలో మాతృమూర్తులను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సిబిసి పాస్టర్ రెవ. డాక్టర్. స్వర్గన్ కుమార్ మాట్లాడుతూ.. నవ మాసాలు మోసి కనిపెంచిన తల్లిని ప్రతి ఒక్కరూ ప్రేమతో వారిని పెంచి పోషించాలని, వృద్ధాప్యంలో ఉన్న తల్లిని తండ్రిని ప్రతి ఒక్కరు విధిగా బాధ్యతతో ప్రవర్తించాలన్నారు. బైబిల్‌లో సైతం తల్లిని తండ్రిని సన్మానించిన బిడ్డలు దీర్ఘాయుష్మంతులై జీవిస్తారని పేర్కొన్నారు. అనంతరం మదర్స్ డే సందర్భంగా సంఘ కమిటీ పెద్దలు తల్లులను శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సిబిసి సంఘ కార్యదర్శి ధైద సాల్మన్ రాజ్, ఉప కార్యదర్శి ధైద వెంకటరత్నం, ఈసీ మెంబర్ పుట్టల ఇమ్మానియేల్, పాస్టరమ్మ మేరీస్వర్గన్, స్త్రీల అధ్యక్షురాలు పుట్టల వజ్రమ్మ శామ్యూల్, కార్యదర్శి పుట్టల హేమలత లక్ ప్రకాష్, క్వాయర్ డైరెక్టర్ ధైద సరిత రవి, యూత్ సెక్రెటరీ ధైద సుందర్, సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఓటింగ్‌కు అంతా సిద్ధం పోలింగ్ కేంద్రాలకు చేరుకున్న సిబ్బంది

### ఓటర్లకు మామిడి తోరణాలతో స్వాగతం

### చల్లబడ్డ వాతావరణంతో పెరగనున్న ఓటింగ్ శాతం

*గరిడేపల్లి, మే 12 ప్రభాతవార్త*

గరిడేపల్లి మండలంలో సోమవారం నిర్వహించే పార్లమెంట్ ఎన్నికలకోసం అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయి. ఓటర్లు తమ ఓటు హక్కు వినియోగించుకునేందుకు అవసరమైన ఏర్పాట్లు చేశారు. ఆదివారం సాయంత్రానికి మండలంలోని పోలింగ్ కేంద్రాలకు సంబంధిత మెటీరియల్‌తో అధికారులు,సిబ్బంది చేరుకున్నారు. పోలింగ్ కేంద్రాలకు చేరుకున్న సామాగ్రిని, ఓటింగ్‌కు అవసరమైన మెటీరియల్ అంతా వచ్చిందా లేదా అని పోలింగ్ అధికారులు పరిశీలించారు. మండలంలో మొత్తం 46145 మంది ఓటర్లు ఉండగా వీరిలో పురుషులు 22335 మంది మహిళలు 23803 మంది ఉన్నారు. పోలింగ్ నిర్వహించేందుకు మండలంలో 57 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేయగా, 57మంది పోలింగ్ అధికారులు, 57మంది అసిస్టెంట్ పోలింగ్ అధికారులు, నలుగురు రూట్ అధికారులు, ఒకరు జోనల్ అధికారి, రెవిన్యూ సిబ్బంది, బిఎల్‌వోలు, పంచాయతీ కార్యదర్శులు ఓటింగ్ కార్యక్రమంలో పాలుపంచుకోనున్నారు. మండలంలో పోలింగ్ ప్రశాంతంగా నిర్వహించేందుకు . వేసవికాలం కావటం ఒకవైపు మండుతున్న ఎండలతో ఉదయం, సాయంత్రం సమయాల్లో ఎక్కువగా పోలింగ్ కేంద్రాల వద్దకు ఓటర్లు చేరుకునే అవకాశం ఉంది. ఇదే వాతావరణం సోమవారం కూడా ఉంటే ఓటింగ్ శాతం పెరిగే అవకాశం ఉంటుంది. ఎండ తీవ్రత ఉంటే మాత్రం ఓటింగ్ శాతం తగ్గే అవకాశం ఉందని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు.